ప్రజాశక్తి

మంగళవారం 25 మార్చి 2025 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

డిఎస్‌సి అభ్యర్థుల డీలా!



- అదిగో ఇదిగో.. అంటూ నోటిఫికేషన్‌పై ప్రభుత్వం తాత్సారం
- పాఠశాలల రేషనలైజేషన్‌పై దృష్టి
- పోస్టులు తగ్గుతాయని నిరుద్యోగుల్లో ఆందోళన

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

ఎనిమిది నెలలుగా అదిగో...ఇదిగో... అంటూ ఊరిస్తున్న డిఎస్‌సి నోటిఫికేషన్‌ను పట్టభద్రులు, టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ప్రకటిస్తామని సిఎం చంద్రబాబు, విద్యాశాఖమంత్రి నారా లోకేష్ చేసిన ప్రకటనలు నీటిమీద రాతలుగానే మిగిలిపోయాయి. ఎన్నికల్లో పట్టభద్రుల ఓట్లు పొందిన కూటమి ప్రభుత్వం ఎన్నికల కోడ్ ముగిసి 20 రోజులు దాటినా ఇంత వరకు ఎటువంటి స్పందన లేదు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో కూడా వచ్చే జూన్ కల్లా ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ అని ప్రకటనలు గుప్పించినా ఇంత వరకు ఏ స్థాయిలోనూ కదలిక లేదు. తాజాగా ఎస్‌సి వర్గీకరణకు డిఎస్‌సికి ముడిపెట్టడం వల్ల మరింత జాప్యమవుతుందని చెబుతున్నారు. అంతేగాక డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల కంటే ముందుగా పాఠశాలల రేషనలైజేషన్ చేయాలనే తలంపుతో అధికారుల్లో ముమ్మర కసరత్తు చేస్తున్నారు. కనీస సంఖ్యలో విద్యార్థులు లేని పాఠశాలలను దూరంగా ఉన్నపాఠశాలల్లో వీలనానికి పేరెంట్స్ కమిటీ ద్వారా తీర్మానం చేసే పనిలో ఎంఈవోలున్నారు. ఈ బాధ్యతలను ఎంఈవోలుకు అప్పగించిన ప్రభుత్వం క్రమంగా పాఠశాలల సంఖ్యను తగ్గిస్తుందనే ఆందోళన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల్లో ఉంది. ఈ పరిణామం నిరుద్యోగుల్లో కూడా ఆందోళన కలిగిస్తోంది. పాఠశాలలు తగ్గిస్తే పోస్టులు కూడా తగ్గుతాయోమోనన్న భావన డిఎస్‌సి అభ్యర్థుల్లో నెలకొంది.

గత ప్రభుత్వం జారీ చేసిన జివో 117 రద్దు చేశామని చెబుతున్న కూటమి ప్రభుత్వం మళ్లీ అదేబాటలో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నూతన విద్యా విధానం అమలుకు ఆసక్తి చూపుతోంది. విద్యా సంస్కరణల కొనసాగింపులో భాగంగా ప్రాథమికోన్నత పాఠశాలల కుదింపునకు కసరత్తు జరుగుతోంది. 117 జీవో రద్దుచేసినా పలు పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ల నియామకం చేపట్టలేదు. గత ప్రభుత్వం 3, 4, 5 తరగతులను సమీపంలోని ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసినట్టుగానే కూటమి ప్రభుత్వం కూడా ఇదే బాటలో ఒక మండలంలో ఒక మోడల్ స్కూలు కొనసాగిస్తామని చెబుతూ మిగతా పాఠశాలల్లోని విద్యార్థులను ఇతర పాఠశాలల్లో వీలీనం దిశగా అడుగులేస్తోంది. దీనివల్ల తక్షణం విద్యార్థులకు పాఠశాలలు దూరం అయ్యే పరిస్థితి ఉండగా కాలనుగుణంగా ఉపాధ్యాయుల పోస్టుల సంఖ్య తగ్గడం అనివార్యంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో డిఎస్‌సి ద్వారా ఉపాధ్యాయులు అవుదామనుకున్న వారిలో నిరాశ, నిస్పృహలు వ్యక్తమవుతున్నాయి.

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గత ప్రభుత్వ హయాంలో 6600 పోస్టులకు డిఎస్‌సి నోటిఫికేషన్ జారీ చేయగానే ప్రైవేటు విద్యా సంస్థల్లో చేస్తున్న ఉపాధ్యాయ ఉద్యోగాలను వదులుకుని శిక్షణా కేంద్రాలకు పరుగులు పెట్టారు. ఆతరువాత కొద్ది రోజులకు ఈ నోటిఫికేషన్ నిలిచిపోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి

▶ 2లో



ధర్నాలో మాట్లాడుతున్న సిపిఎం గుంటూరు నగర కార్యదర్శి నళినీకాంత్

పేదల కాలనీల్లో వసతులు కల్పించాలి

- టిడ్కో గృహాల్లో సమస్యలను పరిష్కరించాలి
- జిఎంసి ఎదుట సిపిఎం ధర్నా - కమిషనర్‌కు వినతి
- పరిష్కారిస్తామని కమిషనర్ శ్రీనివాసులు హామీ

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో పేదలు నివసిస్తున్న వివిధ కాలనీలలో తాగునీరు, మురుగు కాల్వలు, సిమెంట్ రోడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఎం నగర కార్యదర్శి కె.నళినీకాంత్ డిమాండ్ చేశారు. సిపిఎం ప్రజాచైతన్య యాత్రల ముగింపు సందర్భంగా సోమవారం జిఎంసి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సిపిఎం జిల్లా కమిటి సభ్యులు బి.ముత్యాలరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నళినీకాంత్ మాట్లాడుతూ నగరంలో వివిధ ప్రాంతాల్లో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రలు నిర్వహించి సమస్యలు తెలుసుకున్నామని, మురుగు కాల్వలు, తాగునీరు, రోడ్లు వంటి ప్రధాన సమస్యలు అనేకం తమ దృష్టికి వచ్చాయని చెప్పారు. అద్దె ఇంట్లో ఉండలేక టిక్కో గృహాలకు వచ్చిన వారు కనీస వసతుల్లేక తిరిగి అద్దె ఇళ్లకు వెళ్లే పరిస్థితి వచ్చిందన్నారు. జిఎంసి సరఫరా చేస్తున్న తాగునీరు దుర్వాసన వస్తోందని, అది కూడా రెండ్రోజులకు ఒకసారి సరఫరా చేస్తున్నారని, అందరికీ సరిపోవట్లేదని తెలిపారు. పైపులైన్లు లీకులు వచ్చి గోడలకు చెమ్మ

▶ 2లో



నిరసనలో పాల్గొన్న ఉద్యోగులు

విద్యుత్ బస్సులను ఆర్టీసీకే ఇవ్వాలి

ప్రజాశక్తి-గుంటూరు

విద్యుత్ బస్సులు ఆర్టీసీకే ఇవ్వాలని, మోటారు రవాణా చట్టంలో మార్పులను నిలిపివేయాలని, మోటారు రవాణా కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టం చేయాలని, కార్మిక చట్టాల్లో చేస్తున్న మార్పులను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఢిల్లీలో నిర్వహించిన ప్రదర్శనకు మద్దతుగా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ బస్‌స్టేషన్‌లో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిప్రసాద్ మాట్లాడుతూ విద్యుత్ బస్సులను ఆర్టీసీలకు నేరుగా ఇవ్వకుండా ప్రైవేటు సంస్థల ద్వారా ఇవ్వడం అంటే ఆర్టీసీని దొడ్డిదారిన ప్రైవేటీకరణ చేయడమేనన్నారు. ఆర్టీసీలో నైపుణ్యం కలిగిన సిబ్బంది యాజమాన్యం ఉన్నారని, విద్యుత్ బస్సులను ఆర్టీసీలకు నేరుగా ఇస్తే ప్రయాణికులకు మెరుగైన సేవలు అందుతాయని చెప్పారు. మోటారు రవాణా చట్టంలో చేస్తున్న మార్పుల కారణంగా ప్రైవేటు రవాణా పెద్ద ఎత్తున పెరిగి ఆర్టీసీలు నష్టపోయే పరిస్థితి వస్తుందని, కావున ఆర్టీసీలను బలోపేతం చేసే విధంగా ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేసే విధంగా రవాణా చట్టాల్ని మార్పు చేయాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్ల పేరుతో కార్మిక చట్టాలను యజమానులకు అనుకూలంగా సమూలంగా మార్చి వేస్తున్నారని భవిష్యత్తులో కార్మికులు తమకోసం యూనియన్ పెట్టుకోవడం కూడా సాధ్యం కాదని తెలిపారు. ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి టీవీజీ రవిశంకర్ మాట్లాడుతూ గుంటూరు 2 డిపోకు 100 విద్యుత్ బస్సులు కేటాయించినట్టుగా ప్రకటనలు వస్తున్నాయని, దీనివలన గుంటూరు 2 డిపో ఉద్యోగులు ఇతర డిపోలకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందని, కనుక ఈ విద్యుత్ బస్సుల నిర్వహణ ఆర్టీసీ ఉద్యోగులనే చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీలో నియామకాలు చేపట్టాలని కొత్త బస్సులు కొనుగోలు చేయాలని, 2023 పి ఆర్‌సిని ఇవ్వాలని, బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు ఆర్.శ్రీనివాసరావు, జి.నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

దాడి కేసులో 11 మందికి జైలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించి దాడి చేసిన కేసులో 11 మందికి జైలు శిక్ష, జరిమానా విధిస్తూ నరసరావుపేటలోని మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఇన్‌ఛార్జి ప్రధాన న్యాయమూర్తి ఆశీర్వాదం పాల్ సోమవారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. 2018 జులై 27న నరసరావుపేట మండలం జొన్నలగడ్డ గ్రామంలో తమ ఇంటి ముందు మూత్ర విసర్జన చేయొద్దని బత్తుల కోటేశ్వరమ్మ చెప్పినందుకు నిందితులు ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించి దాడి చేశారు. దీనిపై బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన నరసరావుపేట రూరల్ పోలీసులు విచారణ చేసి ఛార్జీషీటు దాఖలు చేశారు. నేరం రుజువు కావడంతో నల్లగంగుల వెంకటరత్నం, రామిరెడ్డికి మూడేళ్ల జైలు, రూ.10 వేలు జరిమానా, నాగేశ్వరరెడ్డి, రామాంజనేయరెడ్డి, అనురాధ, ధనలక్ష్మి, కవిత, సరోజిని ఆదినారాయణరెడ్డి, అంజిరెడ్డికి ఏడాది జైలు, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు.



డ్రెయినేజీ సమస్య ఎదుర్కొంటున్న వారితో మాట్లాడుతున్న పి.మధు

అన్నం కూడా తినలేకపోతున్నాం..!

- డ్రెయినేజీ సమస్యపై తాడేపల్లి పట్టణం, విలీన గ్రామాల ప్రజల ఆవేదన
- పరిష్కారానికి లోకేష్ స్పందించాలని మాజీ ఎంపి మధు డిమాండ్

ప్రజాశక్తి- తాడేపల్లి, తాడేపల్లి రూరల్

రూ.కోటితో సొంత ఇంటి కల నెరవేర్చుకున్నామన్న ఆనందం క్షణాల్లో ఆవిరైపోయిందని తాడేపల్లి పట్టణంలోని సుందరయ్య నగర్ వాసులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం బైపాస్ రోడ్‌లోని విఆర్ అపార్ట్మెంట్స్, మణిపాల్ ఆసుపత్రి, సుందరయ్య నగర్ కట్ట ప్రాంతాల్లో రాజ్యసభ మాజీ సభ్యులు పి.మధు పర్యటించి స్థానికులతో మాట్లాడారు. ముఖ్యంగా సుందరయ్య నగర్ ప్రాంతంలో ఇళ్లల్లోనే సెప్టిక్ ట్యాంక్ మాదిరి మురుగునీటి కోసం ప్రత్యేకంగా గుంతలు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్థానికులు వాపోయారు. అద్దెల ద్వారా వచ్చిన ఆదాయం మురుగునీరు ఎత్తిపోసుకోవటానికి సరిపోతోందన్నారు. మురుగు నీరు ఇళ్లమధ్య పెద్ద ఎత్తున పేరుకుపోయి దుర్వాసన వస్తోందని, అన్నం కూడా తినలేకపోతున్నామని

▶ 2లో



రంజాన్ సమయాలు

ఇఫ్తార్ : 6.25 (మంగళవారం - సాయంత్రం)

సహర్ : 4.52 (బుధవారం - ఉదయం)

పిడుగురాళ్లలో పి4 సర్వే సభ

ప్రజాశక్తి-పిడుగురాళ్ల : సోమవారం స్థానిక ర్అండ్బి బంగ్లాలో మున్సిపల్ అధికారులు పి4 సర్వే సభ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పట్టణ మున్సిపల్ కమిషనర్ పర్వతినేని శ్రీధర్ హాజరయ్యారు. ఆయన మాట్లడుతూ ప్రభుత్వం సంపన్నులును, పేదలను ఒక చోటికి చేర్చడమే పి4 లక్ష్యం అన్నారు. రాష్ట్రంలో 2029కల్లా పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ఈ పి4 నిర్వహిస్తున్నామని మెదటి దిశలో 20లక్షల మందికి చేయూత అందిస్తామన్నారు. కార్యక్రమంలో అధికారులు మరియు టిడిపి పట్టణ అధ్యక్షులు గొంట్ల శ్రీనివాసరావు,మాజీ జిడిసిసి డైరక్టర్ వడ్డవల్లి సర్వేశ్వరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

తిరునాళ్ల ఆదాయం రూ.38,62,340

ప్రజాశక్తి - దుర్గి : శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మి అమ్మవారి దేవస్థానం వార్షిక తిరునాళ్ళ (జాతర)ను ఈనెల 23వ తేదీన నిర్వహించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త శ్రీ యాగంటి వెంకటేశ్వర్లు సహాయ కమిషనర్, కార్య నిర్వహణాధికారి పి సైదమ్మ బాయి ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు. 24వ తేదీన హుండీ లెక్కించగా మొత్తం రూ. 38,62,340లు ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు. గత సంవత్సరము హుండీ ద్వారా రూ.29,56,808లు వచ్చిందనీ, ఈ సంవత్సరము రూ. 9,05,532లు ఎక్కువ మొత్తము వచ్చినట్లు వారు తెలిపారు.

కృష్ణా జలాశయంలో 10 లక్షల చేప పిల్లల విడుదల

ప్రజాశక్తి - విజయపురిసౌత్ : మత్స్యకారుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందని జిల్లా మత్స్యశాఖ అధికారి సంజీవరావు అన్నారు. మాచర్ల మండలం అనుపు కృష్ణా జలాశయంలో 10 లక్షల చేప పిల్లలను సోమవారం ఆయన విడుదల చేశారు. అలి వలలుతో చేపల వేట చేస్తే కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో టిడిపి విజయపురిసౌత్ అధ్యక్షులు బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి, ఎఫ్డిఓ టివిఎ శ్రీనివాసరావు, అగ్రికల్చర్ ఏ ఓ జగదీష్, మత్స్యశాఖ తనిఖీ అధికారి వెంకట రమణ, గ్రామ మత్స్య సహాయకులు లీలావతి పాల్గొన్నారు.



క్షయతో రోజుకు 3 వేలకుపైగా మరణాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

క్షయ వ్యాధిని ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సమర్ధవంతమైన చర్యలను అమలు చేపట్టిందని పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డిఎంహెచ్ఒ) డాక్టర్ బి.రవి అన్నారు. క్షయ వ్యాధి నివారణపై అవగాహన కల్పించేందుకు ప్రతి ఏడాది మార్చి 24 న నిర్వహించే ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా సోమవారం నరసరావుపేటలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం వద్ద ర్యాలీని డిఎంహెచ్ఒ ప్రారంభించి మాట్లాడారు. క్షయ వల్ల ప్రపంచ వ్యాప్తంగా రోజుకు 3 వేలకు పైగా మరణాలు సంభవిస్తున్నాయని, రోగ నిర్ధారణ చేయని ప్రతి కేసూ ఏడాదికి 10-15 మంది వ్యక్తులకు సోకే అవకాశం ఉందని తెలిపారు. 1-2 వారాల పాటు నిరంతర దగ్గు ఉన్న వ్యక్తులను ఉచిత పరీక్షలకు, ఉచిత చికిత్స/పోషకాహార కిట్ల సదుపాయంతో పాటు డిబిటి ప్రక్రియ క్షయ వ్యాధి బాధితునికి పోషకాహార ప్రయోజనాల కోసం రూ.1000 జమ చేస్తున్నట్లు చెప్పారు. జిల్లా టిబి లెప్రసి, ఎయిడ్స్ అధికారి డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ 2026 నాటికి క్షయ వ్యాధి రహిత పల్నాడు జిల్లా సాధనకు కృషి చేస్తున్నామన్నారు. అనంతరం క్షయ రోగులకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. క్షయ అంటువ్యాధి అయినా భయపడాల్సిన పనిలేదని, పూర్తి స్థాయిలో నిర్మూలించే ఔషాదాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ప్రస్తుతం జిల్లాలో 1500 క్షయ వ్యాధి బాధితులు ఉన్నారన్నారని, వారికి ప్రభుత్వం ఉచితంగా మందులు అందిస్తోందని తెలిపారు. చికిత్సను మధ్యలో ఆపకుండా చివరిదాకా మందులు వాడితే తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ పద్మావతి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ బి.గీతాంజలి, డాక్టర్ హనుమకుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఇదిలా ఉండగా క్షయ నిర్మూలనపై వైద్యారోగ్య శాఖ రూపొందించిన వాల్పోస్టర్లను జిల్లా కలెక్టర్ పి.అరుణ్బాబు, జెసి, ఇతర అధికారులు కలెక్టరేట్లో ఆవిష్కరించారు.


ర్యాలీ ప్రారంభిస్తున్న డిఎంహెచ్ఒ డాక్టర్ బి.రవి


అన్నం కూడా తినలేకపోతున్నాం..!

(మొదటి పేజీ తరువాయి)

వాపోయారు. విజయవాడ నగరంలో ఉన్న ఆస్తులు అమ్ముకొని ప్రశాంతంగా ఉందామని, ఇక్కడికొస్తే కలలన్నీ కల్లలయ్యాయని చెప్పారు. భూగర్భ జలాలు సైతం నల్లగా వస్తున్నాయని, మున్సిపాలిటీకి అన్ని రకాల ఛార్జీలు చెల్లించిన తమకు తిప్పలు తప్పడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మధు మాట్లాడుతూ రాజధాని అమరావతికి ముఖద్వారంగా ఉన్న తాడేపల్లిలో ఉన్న ఇబ్బందులు చూస్తుంటే ఆశ్చర్యమేస్తోందన్నారు. డ్రెయినేజీ సమస్య పరిష్కారం కోసం అన్ని పార్టీలూ ముందుకు రావాలని, ప్రజలు సైతం తమ పోరాటాల్లో కలిసి రావాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ కమిషనర్ను కలిసి వినతిపత్రం ఇవ్వాలని, స్థానిక ఎమ్మెల్యే అయిన మంత్రి లోకేష్ను కదుద్దామని చెప్పారు. ఇదిలా ఉండగా డ్రెయినేజీ సమస్య పరిష్కారం కోసం సాగే కార్యక్రమాల్లో తామూ భాగస్వాములు అవుతామని తాడేపల్లి బైపాస్ రోడ్లోని విఆర్ అపార్ట్మెంట్ వాసులు చెప్పారు. అపార్టుమెంటులోని వారితో బిఎస్సి శివారెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించగా మధు మాట్లాడుతూ తాడేపల్లిలో తీవ్ర సమస్యగా ఉన్న మురుగు, తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. మంత్రి లోకేష్ అపార్ట్మెంట్ వాసులకు హామీనిచ్చి సమస్య పరిష్కారానికి ముందుకు రావాలని కోరారు. ఇదిలా ఉండగా గుండిమెడ గ్రామంలోనూ ప్రజాసంఘాల నాయకులతో కలిసి మధు పర్యటించారు. డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేనందున ఎక్కడి మురుగునీరు అక్కడే నిలిచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించారు. గ్రీన్ పార్క్ వద్ద డ్రెయినేజీ పొంగి, పొలాలలో పారుతుండడం వల్ల పొలాలు దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు.విలీన గ్రామాల్లో పన్నులు పెంచిన అధికారులు పారిశుధ్యాన్ని మాత్రం విస్మరించారని అన్నారు. మురుగు నీరు బయటకు పోయే దారి లేక ఎక్కడిక్కడే నిలిచి దుర్వాసనతోపాటు దోమలు వ్యాపించి జనం రోగాలబారిన పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం చెబుతున్న స్వచ్ఛత ఇక్కడ కనిపించడం లేదని విమర్శించారు. కార్యక్రమాల్లో ఎమ్టిఎంసి మురుగు నివారణ కమిటీ నాయకులు జొన్నవిత్తుల శేషయ్య, వై.నేతాజీ, బి.వెంకటేశ్వర్లు, జొన్న శివశంకరరావు, పి.కృష్ణ, కె.కరుణాకర్రావు, వి.దుర్గారావు, ప్రభాకర్, సిహెచ్ భుజంగరావు, డివి భాస్కర్రెడ్డి, ఎం.శ్రీనివాస్రెడ్డి, బాష, ఎస్.గిరిజ, డి.వెంకటరెడ్డి, వై.బర్నబాస్, సి.శివరామిరెడ్డి, నాగపోగు విజయరాజు, బి.సంసోను, వి.భారతి, విఆర్ అపార్ట్మెంట్ వాసులు ఎం.బోస్ రెడ్డి, బి.నాగిరెడ్డి, లక్ష్మణరావు, సుబ్బారావు, రమణ రాజు, డి.ఉమామహేశ్వరరావు, వెంకటరమణ పాల్గొన్నారు.


గుండిమెడలో పొలాల్లోకి వెళ్తున్న డ్రెయినేజీ పరిశీలిస్తున్న మధు, ఇతర నాయకులు

బుగ్గవాగు రిజర్వాయర్లో విద్యార్థి మృతదేహం



ప్రజాశక్తి - మాచర్ల : ఇంటర్ చదువుతూనే ఆర్థిక అవసరాల కోసం రోడ్డు పనులకు వెళ్లిన విద్యార్థి సాగర్ కాల్వలో శనివారం జారిపడగా మృతదేహం సోమవారం లభ్యమైంది. దీనిపై వివరాల ప్రకారం.. రెంటచింతల మండలం పాలువాయి గ్రామానికి చెందిన తురక శ్రీనివాసరావు కుమారుడు కోటేశ్వరరావు (19) గురజాలలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ రెండో సంవత్సరం పరీక్షలు పూర్తి చేసుకుని ఇటీవలే ఇంటికి వచ్చాడు. తల్లిదండ్రులు నడికూడి - మాచర్ల బైపాస్ రోడ్డు పనులు చేస్తుండగా కోటేశ్వరరావు కూడా వారితోపాటే పనులకు వెళ్లాడు. ఈ క్రమంలో శనివారం జమ్మలమడక వెళ్లే మార్గంలోని బొంబాయి కంపెనీ వద్ద రోడ్డు విస్తరణ పనులను చత్తీస్ఘడ్ కూలీలతో పాటు కోటేశ్వరరావుకు సూపరైజర్లు అప్పగించారు. మధ్యాహ్నం ట్రాక్టర్ ట్యాంకర్కు నీరు పెట్టే క్రమంలో కోటేశ్వరరావు కాలు జారీ పడి నీటి ప్రవాహంలో కొట్టుకుపోయాడు. దీంతో రహదారి పనులు చేపట్టిన ఎస్సీపీఎల్ సంస్థ సూపరైజర్లకు తల్లిదండ్రులు సమాచారం అందించారు. అప్పటి నుండి మృతదేహం కోసం గాలించగా మంచికల్లు బుగ్గవాగు రిజర్వాయర్లో కనిపించింది. మృతదేహానికి మాచర్ల ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం తల్లిదండ్రులకు అప్పగించారు. చేతికి అందొచ్చిన కొడకు మృత్యువాత పడటంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. మాచర్ల రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

పేదల కాలనీల్లో వసతులు కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి)

వస్తోందన్నారు. డ్రెయినేజిలు పూడుకుపోయాయని, ఇంట్లో నీరు బయటకు వెళ్లట్లేదని అన్నారు. కళ్యాణినగర్, రత్నగిరినగర్, పుచ్చలపల్లి సుందరయ్య కాలనీ, ప్రగతినగర్, వెంకటాద్రిపేట, పాతగుంటూరు దుర్గానగర్, శ్రామికనగర్, జానీ స్వరాజ్ నగర్లలో తాగునీరు నీరు సక్రమంగా సరఫరా అవ్వట్లేదన్నారు. రోడ్లు, డ్రైనేజిలు లేవన్నారు. కళ్యాణినగర్, రత్నగిరినగర్, వెంకటాద్రిపేటల్లో కొంతమందికి ఇంటి పన్నులు వేశారని, ఇంటిపన్నులు లేనివారికి ట్యాప్ కనెక్షన్లు ఇవ్వలేదని తెలిపారు. సిమెంట్లు రోడ్లు వేయకపోవటంతో పేదలు వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యలన్నీ పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని అన్నారు. సిపిఎం నగర కార్యదర్శివర్గ సభ్యులు కె.శ్రీనివాసరావు, బి.సత్యనారాయణ, నగర నాయకులు షేక్ ఖాశీం షహీద్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు ఎన్నికలకు ముందు అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నా ఎన్నికల అనంతం ప్రజలను పట్టించుకోవటం లేదని విమర్శించారు. వేసవిలో తాగునీరు లేకుండా ఎలా ప్రజలు బతుకుతారని ప్రశ్నించారు. ధర్నా అనంతరం వివిధ కాలనీల నుండి వచ్చిన పేదలు నగక కమిషనర్ పులి శ్రీనివాసులును కలిసి వినతిపత్రాలు అందజేశారు. కమిషనర్ స్పందిస్తూ టిడ్కో గృహాల్లో నివాసం ఉంటున్న ప్రజలకు ఏప్రిల్ నుండి అక్కడే పెన్షన్లు, రేషన్ ఇచ్చేట్లు అధికారులతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. కళ్యాణినగర్, రత్నగిరి నగర్లలో పర్యటించి సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని అన్నారు. కళ్యాణినగర్, రత్నగిరినగర్, వెంకటాద్రి పేటలలో నివాసం ఉంటున్న పేదలకు అందరికి ఇంటిపన్నులు వేసి ఇంటింటికి ట్యాప్ కనెక్షనల్లు ఇస్తామని హామీ ఇచ్చారు. నగరంలో ఎక్కడా తాగునీటి సమస్యలు రాకుండా చూస్తామన్నారు. ధర్నాలో సిపిఎం నాయకులు ఆది నికల్సన్, షేక్ ఖాశీంవలి, టి.శ్రీనివాస రావు, జి.వెంకట్రావు, ఎ.కళ్యాణి, జి.లూథర్పాల్, షేక్ బాషా, సీపాన పద్మనాభుడు, ఎ.వీరవర్మ, టిడ్కో గహాలు, వివిధ కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

డిఎస్సి అభ్యర్థుల డీలా!

(మొదటి పేజీ తరువాయి)

వచ్చిన వెంటనే పోస్టుల భర్తీ చేస్తామని సిఎం చంద్రబాబుతోపాటు పవన్ కల్యాణ్ తదితరులు హామీలు గుప్పించారు. జూన్ 12న ప్రమాణ స్వీకారం సందర్భంగా సిఎం చంద్రబాబు 16 వేల ఖాళీల భర్తీకి మెగా డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేస్తామని తొలిసంతకం చేశారు. ఇప్పటికి దాదాపు 9 నెలలు గడిచింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఉపాధ్యాయ నిరుద్యోగులు శిక్షణా సంస్థల్లో తమ శిక్షణలను కొనసాగిస్తున్నారు. కొంతమంది శిక్షణ పూర్తి చేసుకుని ఇళ్ల వద్ద కసరత్తు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 50 వేల మంది నిరుద్యోగులున్నారు. గత జూన్ నాటికి జిల్లాలో 1060 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రభుత్వం 8 నెలలుగా కాలయాపన చేయడంపై ఉపాధ్యాయ నిరుద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.

ట్యాంకర్లకు మూడేళ్లలో టాటా : జీవీ

ప్రజాశక్తి - వినుకొండ

పల్నాడు జిల్లాలో నీటి ట్యాంకర్లకు టాటా చెప్పి ఇంటింటికీ సమృద్ధిగా రక్షితనీటిని మూడేళ్లలో సరఫరా చేస్తామని ప్రభుత్వ చీఫ్విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. బొల్లాపల్లి, వరికెపూడిశెల, వాటర్గ్రిడ్, జల్జీవన్ మిషన్ ద్వారా కరువునే రూపుమాపుతామని చెప్పారు. బొల్లాపల్లి మండలంలో తాగునీటి ఎద్దడి ఎదుర్కొంటున్న 17 గ్రామాలకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాను ఆయన సోమవారం రేమిడిచర్లలో ప్రారంభించి మాట్లాడారు. 30 ట్యాంకర్ల ద్వారా ప్రతిరోజూ 140 ట్రిప్పుల చొప్పున 3 నెలల పాటు తాగునీటిని సరఫరా చేస్తామని చెప్పారు. గత టిడిపి ప్రభుత్వంలో మొదలు పెట్టిన వాటర్గ్రిడ్ పనులను వైసిపి ప్రభుత్వం పూర్తి చేసి ఉంటే ఈ దుస్థితే వచ్చేది కాదని అన్నారు. వినుకొండ, గురజాల, మాచర్ల నియోజక వర్గాలకు రూ.600కోట్లు పైగా నిధులిచ్చి పనులు మొదలు పెట్టామని, జల్జీవన్ మిషన్లో కేంద్ర నిధులకు మ్యాచింగ్ గ్రాంట్లు కూడా గత ప్రభుత్వం ఇవ్వలేదని అన్నారు. ఆ లోపాలు సరిచేసేలా ప్రస్తుతం జల్జీవన్ మిషన్లో భాగంగా కేంద్రం రూ.18వేల కోట్లు ఇస్తే చంద్రబాబు మ్యాచింగ్ గ్రాంట్ రూ.2,800 కోట్లు కేటాయించారని తెలిపారు. ఈ ఏడాదే పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. సాగునీరు కోసం గోదావరి పెన్నా అనుసంధానానికి శ్రీకారం చుట్టారని, పల్నాడు, రాయలసీమను సస్యశ్యామలం కాబోతున్నాయని అన్నారు. బొల్లాపల్లి జలాశయం పూర్తి అయితే పల్నాడు కరవు తీరి భూగర్భ జలాలు పెరుగుతాయని, వరికెపూడిశెల కోసం నిధులిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

పోలీసుల చెంతకు చిన్నారి

ప్రజాశక్తి - పెదకాకాని

పెదకాకానిలోని బైబిల్ మిషన్ సోమ వారం గుర్తు తెలియని చిన్నారిని పోలీసులు తీసుకున్నారు. సోమ వారం చోటు చేసుకున్న సంఘటను వారు తెలిపారు. రోజు మాదిరిగానే బైబిల్



మిషన్‌లో కార్యక్రమాలు నిర్వహిస్తున్న సమయంలో చిన్నారిని గుర్తించిన వాలంటీర్లు పసిబిడ్డకు సంబంధించిన వారు ఏవరూ రాకపోవడంతో పోలీసుల తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. పాప సంరక్షణ నిమిత్తం గుంటూరు సిడబ్ల్యూసి వారికి అంద జేశామని సిఐ టి.పి నారాయణస్వామి తెలిపారు.

గ్రామ పంచాయితీ కార్యాలయము, అనంతవరం
టెండరు ప్రకటన

గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం, అనంతవరం గ్రామ పంచాయితీకి ఈ దిగువ తెల్పిన షెడ్యూల్లో చూపిన సామానులు సరఫరా చేయుటకు / మనుషుల సర్వీసు కొరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయంలో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని ది. 27-03-2025వ తేదీ ఉదయం 11,00లకు స్వీకరించబడి అదేరోజు ఉదయం 11-30 ని॥లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవబడును.టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్లో తెలిపిన ధరావత్తు చెల్లించిన రశీదును జత పరచి టెండరు దాఖలు చేయవలెను. ఎ ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శిగారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయం పనివేళల యందు సంప్రదించవచ్చును.

షెడ్యూలు

వ.నెం.	వివరములు	ధరావత్తు
01.	2025-26 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుట	రూ.200-00
02.	2025-26 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు పిడబ్ల్యుఎస్ సామానులు సరఫరా చేయుట	రూ.200-00
03.	2025-26 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు ఎలక్ట్రికల్ సామానులు సరఫరా చేయుట	రూ.200-00
04.	2025-26 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు స్టేషనరీ సామానులు సరఫరా చేయుట	రూ.100-00
05.	2025-26 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు బోర్‌వెల్ సామానులు సరఫరా చేయుట	రూ.100-00
06.	2025-26 సం॥నకు టెండరు పద్ధతిపై స్వీపరు పోస్టు (1) వ్యక్తి సర్వీసు కొరకు (1-4-2024 నుండి 31-3-2026 వరకు)	100-00 (ఒక్క పోస్టుకి)
07.	2025-26 సం॥నకు టెండరు పద్ధతిపై ఎలక్ట్రీషియన్ పోస్టు (1) వ్యక్తి సర్వీసు కొరకు (1-4-2024 నుండి 31-3-2026 వరకు)	100-00 (ఒక్క పోస్టుకి)
08..	2025-26 సం॥నకు టెండరు పద్ధతిపై మోటారు ఆపరేటర్ పోస్టు (1) వ్యక్తి సర్వీసు కొరకు (1-4-2024 నుండి 31-3-2026 వరకు)	100-00 (ఒక్క పోస్టుకి)

(సం॥) పి.ఆదినారాయణ
పంచాయితీ కార్యదర్శి, గ్రామ పంచాయితీ, అనంతవరం

గ్రామ పంచాయితీ కార్యాలయము, లాం
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. 07/2024 తేది : 24-3-2025

గుంటూరు జిల్లా, తాడికొండ మండలం, లాం గ్రామ పంచాయతీకి ఈ దిగువ తెల్పిన షెడ్యుల్ లో చూపిన మనుషుల సర్వీసు కొరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని ది.28-03-2025 వ తేదీ సాయంత్రం గం॥ 4.00 ల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం గం॥ 4.30 ని॥లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్ లో తెలిపిన ధరావత్తు చెల్లించిన రశీదును జతపరచి టెండరు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శి గారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయం పనివేళల యందు సంప్రదించవచ్చును.

షెడ్యూలు

వ.నెం.	వివరములు	ధరావత్తు
01.	2025-26 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు పిడబ్ల్యుఎస్ సామానులు సరఫరా చేయుట	500-00
02.	2025-26 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు చేతిపంపు సామానులు సరఫరా చేయుట	500-00
03.	2025-26 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు ఎలక్ట్రికల్ సామానులు సరఫరా చేయుట	500-00
04.	2025-26 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుట	500-00
05.	2025-26 సం॥నకు గ్రామ పంచాయితీ పరిధిలోని రోడ్లు, మార్జిన్లు, బిల్డింగులపై మరియు ఇతర ప్రదేశములలో గల హోర్డింగులు మరియు ప్రకటనల బోర్డులకు ప్రకటన పన్ను వసూలు చేసుకొనుటకు	5000-00

సూచన : గ్రామ పంచాయతీ నిధుల లభ్యత మేరకు బిల్లుల చెల్లింపులు చేయగలవారము.

ప్రదేశం : లాం
తేది:24-3-2025

సం/- డి.అరుణ్ కుమార్,
పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ, లాం.

గ్రామ పంచాయితీ కార్యాలయము, లాం
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. 07/2024 తేది : 24-3-2025

గుంటూరు జిల్లా, తాడికొండ మండలం, లాం గ్రామ పంచాయతీకి 2025-2026 సం॥మునకు సంబంధించి ఈ దిగువ తెల్పిన షెడ్యుల్ లో చూపిన సామానులు సరఫరా చేయుటకు ప్రభుత్వ రేట్లకు లోబడి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. మరియు లాం గ్రామ పంచాయతీ పరిధిలో రోడ్లు, మార్జిన్లు బిల్డింగులపైన గల హోర్డింగులు మరియు ప్రకటన బోర్డుల పన్ను వసూలు చేసుకోనుటకు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని ది.28-03-2025 వ తేదీ సాయంత్రం గం॥ 3.00 ల వరకు టెండర్లు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం గం॥ 4.00 ని॥లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్ లో తెలిపిన ధరావత్తు చెల్లించిన రశీదును జతపరచి టెండరు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శి గారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయం పనివేళల యందు సంప్రదించవచ్చును.

షెడ్యూలు

వ.నెం.	వివరములు	పోస్టుల సంఖ్య
1	2025-26 సం॥మునకు టెండరు పద్ధతిపై అవసరమగు స్వీపర్ పోస్టులు (01-04-2025 నుండి 31-03-2026వరకు)	9
2	2025-26 సం॥మునకు టెండరు పద్ధతిపై అవసరమగు డ్రైయిన్ క్లీనర్ పోస్టులు క్రొత్తవి (01-04-2025 నుండి 31-03-2026వరకు)	10
3	2025-26 సం॥మునకు టెండరు పద్ధతిపై అవసరమగు పైప్ లైన్ ఫిట్టర్ కం. ఎలక్ట్రీషియన్ పోస్టు (01-04-2025 నుండి 31-03-2026వరకు)	1
4	2025-26 సం॥మునకు టెండరు పద్ధతిపై అవసరమగు P.W.S ఫిట్టర్ పోస్టులు (01-04-2025 నుండి 31-03-2026వరకు)	2
5	2025-26 సం॥మునకు టెండరు పద్ధతిపై అవసరమగు P.W.S వాచ్ మెన్ పోస్టు (01-04-2025 నుండి 31-03-2026వరకు)	1
6	2025-26 సం॥మునకు టెండరు పద్ధతిపై అవసరమగు P.W.S పంపు ఆపరేటర్ పోస్టు (01-04-2025 నుండి 31-03-2026వరకు)	1
7	2025-26 సం॥మునకు టెండరు పద్ధతిపై అవసరమగు ట్రాక్టర్ డ్రైవర్ పోస్టు (01-04-2025 నుండి 31-03-2026వరకు)	1
	మొత్తము	25

సూచన : పై తెలిపిన టెండర్ ప్రకటన యందు చూపిన సిబ్బంది నియామకానికి సంబంధించి, సిబ్బంది యొక్క పోస్టుల సంఖ్యలో మార్పులు చేయుటకు మరియు ఎటువంటి ముందస్తు సమాచారము లేకుండానే టెండర్లు రద్దు చేయు అధికారము గ్రామ పంచాయతీకి కలదు.

ప్రదేశం : లాం
తేది:24-3-2025

సం/- డి.అరుణ్ కుమార్,
పంచాయతీ కార్యదర్శి,
గ్రామ పంచాయతీ, లాం.

IN THE COURT OF THE II ADDITIONAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT VIJAYAWADA
O.S. No. 252 / 2024

Between:
Sree Venkateswara Swamy Lorry Transport
Rep. by its Proprietor
Yarlagadda Rama Koteswara Rao ...Plaintiff

And

M/s V.S.S.Constructions
Rep.by its Mg. Partner Sura Veera Sekhar Reddy & 5 Others ... Defendants

D5) P.Sumanth Kumar Reddy, S/o Father's name not known Age: 46 years, Hindu, Partner- M/s V.S.S. Constructions R/o Flat No.103, Apurva Residency, Ashram Road, Tadepalli-522 501

D6) D.Venkata Subba Reddy, Father's name not known, Age; 45 Years, Hindu, Partner- M/s V.S.S.Constructions R/o Flat No.103, Apurva Residency, Ashram Road, Tadepalli-522 501.

పై నెంబరు దావాలోని 5వ మరియు 6వ ప్రతివాదులు అయిన మీకు మీ యొక్క హాజరు నిమిత్తము శ్రీకోర్టు వారు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ ప్రకటన ద్వారా మీరు ఇరువురూ ది. 07-04-2025న ఉ॥ 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని న్యాయవాది గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవలెను లేనియెడల దావా మీ పరోక్షమున తీర్మానింపబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వజ్జే వెంకట రవికుమార్
వాది తరపున న్యాయవాది, విజయవాడ.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) సత్తెనపల్లి వారి కోర్టు
ఓ.యస్.నెం.131 / 2024

బిట్వీన్:
సయ్యద్ నాగుల్ మీరా .....వాది

మరియు

వంజా ఆంజనేయులు .....ప్రతివాది

ప్రతివాది:-
వంజా ఆంజనేయులు తండ్రి హనుమయ్య నివాసం డోర్. నెం. 1-4-164-2ఎ, రంగాకాలని, రైల్వే స్టేషన్ దగ్గర, సత్తెనపల్లి పట్టణం మరియు మండలం పల్నాడు జిల్లా - 522403

పై నెంబరుగల దావాలో ఇందలి వాది పై కోర్టులో మీపై ప్రామిసరినోటు బాకీ వసూలు నిమిత్తం దావా దాఖలు చేయగా మీకు ఎన్ని పర్యాయములు దావా సమన్లు పంపిననూ మీరు తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. పై దావాలో మీ హాజరు నిమిత్తం ది.16.06.2025న వాయిదా అయి వున్నది. వాయిదా రోజు ఉదయం 10.30 గం॥లకు మీరు స్వయంగా కాని, మీ న్యాయవాది ద్వారా కాని పైకోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. అట్లు హాజరు కానియెడల మీ పరోక్షమున దావాను విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా మీకు తెలియజేయడమైనది.

(కోర్టు వారి అనుమతితో)

వాయిదా: 16.06.2025
సత్తెనపల్లి
తేది: 14.03.2025

జి.మార్కురావు, బి.ఎ., బి.యల్.,
వాది తరపు న్యాయవాది సత్తెనపల్లి
సెల్: **9397689096**

నోటీసు

మహారాజశ్రీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల సమస్యల పరిష్కార కమీషన్ గారి కోర్టు, కానూరు, విజయవాడలో

CC.No.19/2024

బిట్వీన్:
పోగుల రామ్‌మోహనరావు వగైరా ...కంప్లైనెంట్లు

మరియు

వెల్లంకి చంద్రశేఖర్ ...ఆపోజిట్ పార్టీటు,

వెల్లంకి చంద్రశేఖర్, తండ్రి. సాంబశివరావు, నివాస డోర్.నెం. 4-20-69,నవభారత్‌నగర్ 3వ లైను,గుంటూరుటౌను & జిల్లా.

పైనెంబరు సి.సి.లో ఆపోజిట్‌పార్టీ అయిన మీకు పైస్టేట్ కమీషన్/శ్రీకోర్టువారి ద్వారా, నోటీసు పంపిననూ మీకు ముట్టనందున మీకు ఈపేపర్ ప్రకటన ద్వారా నోటీసు చేయవలసినదిగా పైకోర్టు/స్టేట్‌కమీషన్ వారు ఆర్డరువేస్తూ **ది.25-04-2025**కి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు **ఉ॥గం॥10-30ని॥లకు** మీరు స్వయంగాగాని లేక మీ అడ్వకేటు ద్వారా గాని పై కమీషన్ వారి ఎదుట హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీపరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీయుత కమీషన్ వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది.25-04-2025.

కె.ఎ. విల్సన్, కంప్లైనెంట్లు తరపు న్యాయవాది,
3/10 బ్రాడీపేట, గుంటూరు. సెల్: 9440752001

గ్రామ పంచాయితీ కార్యాలయము, వెంకటకృష్ణాపురం
టెండరు ప్రకటన

తేది : 24-3-2025

గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, వెంకట కృష్ణాపురం గ్రామపంచాయతీ ఈ దిగువ తెలిపిన షెడ్యూలు దాఖలా సామాన్లు సరఫరా చేయుటకు/ మనుషుల సర్వీసు కొరకు సీలు వేసిన టెండర్లు కోరబడుచ్నువి. సదరు టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయం నందు ది. 28-3-2025 తేదీ ఉదయం 11-00 గం.లకు సీల్డు వేసిన టెండర్లు స్వీకరించబడి అదేరోజు ఉదయం 11-30 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో పంచాయతీ టెండర్లు తెరువబడును. టెండరు దాఖలు చేయువారు షెడ్యూలు దాఖల ధరావత్తు చెల్లించి రశీదును టెండరుకు జత చేయవలెను. ధరావత్తును చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. టెండరు తిరస్కరించుటకు లేదా ఆమోదించుటకు కార్యదర్శి వారికి పూర్తి అధికారం కలదు.

వ.నెం.	వివరాలు	ధరావత్తు రూ॥
1.	2025-26 సం॥నకు ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుట	100-00
2.	2025-26 సం॥నకు పిడబ్ల్యుఎస్ సామాన్లు సరఫరా చేయుట	100-00
3.	2025-26 సం॥నకు స్వీపరు	100-00
4.	2025-26 సం॥నకు డ్రెయిన్ క్లీనర్	100-00
5.	2025-26 సం॥నకు పంపు డ్రైవర్ కం వాచ్‌మెన్	100-00
6.	2025-26 సం॥నకు విద్యుత్ విడిభాగాలు సప్లయ్ చేయుటకు	100-00
7.	2025-26 సం॥నకు స్టేషనరీ సామాన్లు సప్లయ్ చేయుటకు	100-00

(సం॥) ఎ.శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, వెంకటకృష్ణాపురం.

గ్రామ పంచాయితీ కార్యాలయము, చావావారిపాలెం
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. 01/2025 తేది : 24-3-2025

గుంటూరు జిల్లా, తెనాలి మండలం, చావావారిపాలెం గ్రామపంచాయతీకి ఈ దిగువ తెల్పిన షెడ్యూల్‌లో చూపిన సామానులు సరఫరా చేయుటకు / మనుషుల సర్వీసు కొరకు సీల్డు టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని ది. 28-03-2025వ తేదీ ఉదయం 11-00 గం.ల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం గం 12-30 వరకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్‌లో తెలిపిన ధరావత్తు చెల్లించిన రశీదును జతపరచి టెండరు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శి గారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయం పనివేళల యందు సంప్రదించవచ్చును.

షెడ్యూలు

వ.నెం.	సప్లయి చేయవలసిన సామాను వివరాలు	ధరావత్తు రూ॥
1.	2025-26 సం॥నకు గ్రామపంచాయతీకి అవసరమగు ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుట	200-00
2.	2025-26 సం॥నకు గ్రామపంచాయతీకి అవసరమగు వీధి విద్యుత్ సామానులు సరఫరా చేయుట	200-00
3.	2025-26 సం॥నకు గ్రామపంచాయతీకి అవసరమగు పంపు సామానులు సరఫరా చేయుట	200-00
4.	2025-26 సం॥నకు గ్రామపంచాయతీకి అవసరమగు స్టేషనరీ సామానులు సామానులు సరఫరా చేయుట	200-00
5.	2025-26 సం॥నకు టెండరు పద్ధతిపై స్వీపరు పోస్టులు 1 మనుషుల సర్వీసు కొరకు (1-4-2025 నుండి 31-3-2026)	100-00 (ఒక్కో పోస్టుకు)
6.	2025-26 సం॥నకు టెండరు పద్ధతిపై పంపు మెకానిక్ పోస్టు (1) మనుషుల సర్వీసు కొరకు (1-4-2025 నుండి 31-3-2026)	100-00 (ఒక్కో పోస్టుకు)
7.	2025-26 సం॥నకు టెండరు పద్ధతిపై ఎలక్ట్రీషియన్ పోస్టు (1) మనిషి సర్వీసు కొరకు (1-4-2025 నుండి 31-3-2026)	100-00

(సం॥) వి.సాంబశివరావు,
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, చావావారిపాలెం

గ్రామ పంచాయితీ కార్యాలయము, చివలూరు
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. 05/2025 తేది : 24-3-2025

గుంటూరు జిల్లా, కొల్లిపర మండలం, చివలూరు గ్రామపంచాయతీకి ఈ దిగువ తెల్పిన షెడ్యూల్‌లో చూపిన సామానులు సరఫరా చేయుటకు / మనుషుల సర్వీసు కొరకు సీల్డు టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని ది. 28-03-2025వ తేదీ ఉదయం 11-00 గం.ల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం గం 12-30 వరకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్‌లో తెలిపిన ధరావత్తు చెల్లించిన రశీదును జతపరచి టెండరు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శి గారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయం పనివేళల యందు సంప్రదించవచ్చును.

షెడ్యూలు

వ.నెం.	సప్లయి చేయవలసిన సామాను వివరాలు	ధరావత్తు రూ॥
1.	2025-26 సం॥నకు గ్రామపంచాయతీకి అవసరమగు ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుట	200-00
2.	2025-26 సం॥నకు గ్రామపంచాయతీకి అవసరమగు వీధి విద్యుత్ సామానులు సరఫరా చేయుట	200-00
3.	2025-26 సం॥నకు గ్రామపంచాయతీకి అవసరమగు పంపు సామానులు సరఫరా చేయుట	200-00
4.	2025-26 సం॥నకు గ్రామపంచాయతీకి అవసరమగు స్టేషనరీ సామానులు సామానులు సరఫరా చేయుట	200-00
5.	2025-26 సం॥నకు టెండరు పద్ధతిపై స్వీపరు పోస్టులు 2 మనుషుల సర్వీసు కొరకు (1-4-2025 నుండి 31-3-2026)	50-00 (ఒక్కో పోస్టుకు)
6.	2025-26 సం॥నకు టెండరు పద్ధతిపై బోర్‌వెల్ ఆపరేటర్ పోస్టు(1) మనుషుల సర్వీసు కొరకు (1-4-2025 నుండి 31-3-2026)	50-00 (ఒక్కో పోస్టుకు)
7.	2025-26 సం॥నకు టెండరు పద్ధతిపై ఎలక్ట్రీషియన్ పోస్టు (1) మనిషి సర్వీసు కొరకు (1-4-2025 నుండి 31-3-2026)	50-00 (ఒక్కో పోస్టుకు)

(సం॥) టి.భవానీ,
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, చివలూరు

పిడబ్ల్యూడీ కాలనీలో ఇళ్ల స్థల లబ్ధిదార్లపై సర్వే

గత ప్రభుత్వం అనర్హులకు కట్టబెట్టిందనే ఆరోపణల నేపథ్యంలో 10 బృందాలుగా విచారణ

ప్రశాశక్తి - మాచర్ల

గత ప్రభుత్వంలో స్థానిక పిడబ్ల్యూడీ కాలనీలో పంపిణీ చేసిన ఇళ్ల స్థలాలపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం మూడు శాఖల ఆధ్వర్యంలో సర్వే చేశారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ప్రాజెక్టు అవసరాల నిమిత్తం పట్టణంలోని ఎన్ఎస్‌పి కెనాల్స్ కార్యాలయం ఏర్పాటు చేశారు. అక్కడే ప్రాజెక్టుకు అవసరమైన భారీ వాహనాల మరమ్మతుల కోసం పిడబ్ల్యూడీ వర్క్‌షాపు ఏర్పాటు చేశారు. ఆ సమయంలో ఏర్పాటైన కాలనీని పిడబ్ల్యూడీ కాలనీగా పిలుస్తుంటారు. అక్కడ ప్రభుత్వం నిర్మించిన క్వార్టర్లలో కెనాల్స్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేసేవారు, పిడబ్ల్యూడీలో పనిచేసిన వారు నివాసం వుండేవారు. ప్రాజెక్టు నిర్మాణం పూర్తయిన అనంతరం కొన్నాళ్ళకు పిడబ్ల్యూడీ వర్క్‌షాపు పూర్తిగా మూలన పడింది. ఆ స్థలంలో ప్రభుత్వ రెసిడెన్సియల్ ఐటిఐకి కొంత స్థలం కేటాయించారు. మిగిలిన స్థలంపై చాలా మంది కన్ను పడింది. పట్టణం పెరటంతో ఆ స్థలం చాల విలువైన స్థలంగా మారింది. గత ప్రభుత్వ హయాంలో జగనన్న కాలనీల పేరుతో ఆ స్థలాన్ని ఆ పార్టీ కార్యకర్తలు, అనుయాయులైన వారికి ఎక్కువగా పట్టాలు ఇచ్చారనే అరోపణలు వచ్చాయి. ఈ అంశంపై కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలోనూ కొందరు ప్రస్తావించి సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. పట్టాలు పొందిన లబ్ధిదారులు ప్రభుత్వ భూమిలో గృహ నిర్మాణశాఖ నిబంధనలు ప్రకారం కాకుండా ఇష్టారీతిన వ్యాపార సముదాయాలు, రెండోతస్తుల భవనాలు నిర్మించారు. వీటిపై పలు ఆరోపణలు రావటంతో ఇప్పటి ప్రభుత్వం విచారణకు ఆదేశించడంతో రెవిన్యూ, పిడబ్ల్యూడీ, గ్రామ సచిలయ శాఖల అధికారులు బృందానికి ముగ్గురు చొప్పున 10 బృందాలుగా సర్వే నిర్వహించారు. ఒక్కొక్క బృందం 30 ఇళ్లను సర్వే చేస్తోంది. పట్టాలు తీసుకొని అమ్ముకున్నారని, రెండు పట్టాల చొప్పున పొంది పెద్ద భవనాలు నిర్మించారని, వ్యాపార సముదాయాలు నిర్మించారనే ఆరోపణల నేపథ్యంలో పరిశీలన చేస్తున్నారు. ప్రతి పట్టా దారునికి ప్రభుత్వం ఇచ్చిన పట్టాను తీసుకొని స్థలం వద్దకు రావాల్సిందిగా కబురు చేస్తున్నారు.



ఇళ్ల స్థలాలపై సర్వే చేస్తున్న అధికారులు



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్, జెసి తదితరులు

కలెక్టర్ గ్రీవెన్స్‌కు 105 అర్జీలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో ప్రజల నుండి 105 అర్జీలను స్వీకరించారు. వాటిని పరిష్కారం నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు సిఫార్సు చేశారు. అర్జీలను కలెక్టర్‌తోపాటు జెసి, డిఆర్‌ఒ, ఇతర అధికారులు స్వీకరించారు.

ప్రజాశక్తి - క్రోసూరు

ప్రజాసమస్యల పరిష్కార వేదికలో భాగంగా సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌కు 5 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ వివి నాగరాజు తెలిపారు. అర్జీల్లో గ్రామా పంచాయతీకి సంబంధించినవి 2, రెవెన్యూ అంశాలకు సంబంధించిన 3 ఉన్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా జల్ జీవన్ మిషన్ పనుల్లో భాగంగా ఎస్సీ, ఎస్టీలకు తాగునీటి సరఫరా కోసం చేపట్టిన పనుల్లో లోపాలపై ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర గౌరవాధ్యక్షులు గార్లపాటి దాసు ఫిర్యాదు చేశారు. క్రోసూరు ఎస్సీ కాలనీలో 2023 నవంబర్‌లో పనులు మొదలు పెట్టారని, కొన్ని సిసి రోడ్లు పగలగొట్టినా పనులు మాత్రం పూర్తి చేయలేదని చెప్పారు. క్రోసూరు మెయిన్ రోడ్డులో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ వెనక భాగం ఆక్రమణకు గురవుతోందన్నారు.

17వ వార్డులో కోకొల్లలుగా సమస్యలు



ప్రజాచైతన్య యాత్రలో భాగంగా వార్డు ప్రజలతో మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

నీరు, విద్యుత్ బిల్లులు, ఇళ్ల స్థలాలు, డ్రెయినేజీ సమస్యలతో అల్లాడుతున్నామని పట్టణంలోని 17వ వార్డు ప్రజలు సిపిఎం బృందం ఎదుట ఆవేదన వెలిబుచ్చారు. ప్రజాచైతన్య యాత్రలో భాగంగా వార్డులో సిపిఎం బృందం సోమవారం పర్యటిచింది. డ్రెయినేజీ కాల్వలు సరిగా లేక ఇళ్లముందే మురుగు నీరు నిలుస్తోందని, దోమలు విపరీతంగా వ్యాపించి రోగాల బారిన పడుతున్నామని, ప్రతిఇంట్లోనూ జ్వర పీడితులేనని పలువురు చెప్పారు. కనీసం బ్లీచింగ్ అయినా చల్లడం లేదన్నారు. పెరిగిన నిత్యావసర ధరలతో జీవనం కష్టమవుతోందన్నారు. గత ప్రభుత్వం పసుమర్రు, గుదేవారిపాలెంలో ఇళ్ల స్థలాలివ్వగా చాలామంది ఇళ్లు నిర్మించుకోలే కోయామని, ప్రస్తుత ప్రభుత్వమైనా ఇళ్లు నిర్మించాలని, లేకుంటా రూ.6 లక్షల చొప్పున మంజూరు చేస్తా ఇళ్లు కట్టుకుంటామని అన్నారు. విద్యుల్ బిల్లులు అధికంగా వస్తున్నాయని, తాగునీటికీ కటకటలాడుతున్నామని స్థానికులు వాపోయారు. గ్యాస్ సబ్సిడీ డబ్బులు రావడం లేదని సంతోషం అనే మహిళ తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కన్వీనర్ పి.వెంకటేశ్వర్లు, నాయకులు టి.ప్రతాపరెడ్డి మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం తహశీల్దార్ కార్యాలయం వద్ద 28న ధర్నా చేస్తామని, అందరూ హాజరవ్వాలని కోరారు.



ఎన్ఇసిలో ఎల్‌వైఎఫ్ చిత్ర బృందం సందడి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణం కోటప్పకొండ రోడ్డులోని ఎన్ఇసి కళాశాలలో సోమవారం 'లవ్ యువర్ ఫాదర్" (ఎల్‌వైఎఫ్) చిత్ర బృందం సందడి చేసింది. శ్రీహర్ష, కషికా కపూర్ హీరో హీరోయిన్‌గా ప్రముఖ గాయకుడు ఎస్.పి చరణ్ ముఖ్య పాత్రతో నటించిన ఈ చిత్రం వచ్చేనెల 4న విడుదల కానున్న నేపథ్యంలో మూవీ ప్రొమోషన్స్‌లో భాగంగా యూనిట్ కళాశాలకు వచ్చింది. హీరో శ్రీహర్ష మాట్లాడుతూ తండ్రి, కొడుకుల మధ్య ఉండే అనుబంధంపై ఈ సినిమా రూపొందించామని, ప్రతి ఒక్కరు ఈ సినిమాను చూసి విజయవంతం చేయాలని కోరారు. అనంతరం యాక్టర్ బంటి, శ్రీకర్ మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తేజపరిచారు. బృందానికి కళాశాల సెక్రటరి రమేష్, ప్రిన్సిపాల్ కె.వెంకటేశ్వర్లు శుభాకాంక్షలు తెలిపారు.

పన్నులు సకాలంలో చెల్లించండి

మున్సిపల్ కమిషనర్ వేణుబాబు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్



మాచర్ల మున్సిపల్ పరిధిలో నివసిస్తున్న ప్రజలు సకాలంలో ఇంటి పన్నులు, నీటి పన్నులు చెల్లించి పురపాలక సంఘ అభివృద్ధికి తోడ్పడాలని మాచర్ల మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు అన్నారు. సోమవారం కమిషనర్ వేణుబాబు తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో విద్యుత్ బకాయిలు సుమారు రూ.4.80 కోట్లు ఉందని అన్నారు. సింగిల్ టైం పేమెంట్ చేస్తే 74 లక్షలు తగ్గిస్తామని విద్యుత్ అధికారులు తెలిపారని, ప్రస్తుతం నిధుల్లేక కట్టలేని పరిస్థితిలో మున్సిపల్ కార్యాలయం ఉందని చెప్పారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు.

వేలం ద్వారా రూ.13,67,000 ఆదాయం

మాచర్ల పురపాలక సంఘం 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కూరగాయల మార్కెట్, సంద్రి మార్కెట్, జంతు వధశాల (మాంసము మార్కెట్)ల బహిరంగ వేలం సోమవారం స్థానిక మునిసిపల్ కార్యాలయంలో నిర్వహించారు. కూరగాయల మార్కెట్‌ను రూ.6,11,000కు, సంద్రి మార్కెట్‌ను రూ.6,43,000కు, మాంసము మార్కెట్ రూ.1,13,000కు వేలంలో పలువురు దక్కించుకున్నారు. వేలం ద్వారా మున్సిపాల్టీకి రూ.13,67,000 ఆదాయం వచ్చినట్లు కమిషనర్ తెలిపారు.

ఫిజియోథెరపిస్ట్ పోస్టులకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : పల్నాడు జిల్లా భవిత సెంటర్ లలో ఖాళీగా ఉన్న ఫిజియోథెరపిస్ట్ పోస్టులకు పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరె ఆధ్వర్యంలో నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. నాలుగు పోస్టులకు గాను ఆరుగురు అభ్యర్థులు హాజరవ్వగా ఇంటర్వ్యూ, వారి మార్కుల ఆధారంగా డిఇఓ ఎల్.చంద్రకళ, ఎపిసి వి.సుబ్బారావు, డిసిహెచ్ ఎస్.రంగారావు ఎంపికలు చేపట్టారు.



కళాశాల బేస్‌బాల్ జట్టుతో యాజమాన్యం

జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంఎఎం పీజీ విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గుంటూరు వద్ద ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజీలో ఇటీవల నిర్వహించిన ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అనుబంధ ఇంటర్ కళాశాలల బేస్‌బాల్ టోర్నీలో తమ కళాశాల జట్టు తృతీయ స్థానం సాధించిందని ఎంఎం కళాశాలల డైరెక్టర్ దరువూరి శ్రావ్య సోమవారం తెలిపారు. నరసరావుపేట మండలం కేసానుపల్లిలోని కాలేజీలో విద్యార్థుల అభినందన సభ నిర్వహించగా ఆమె మాట్లాడుతూ తమ విద్యార్థులు ఎ.సంజయ్, బి.సాగర్ పంజాబ్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. కళాశాల చైర్మన్ మేదరమెట్ల రామశేషగిరిరావు మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో కూడా రాణిస్తున్నారన్నారు. ఆటలు ఐక్యతను, క్రమశిక్షణను నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు శారీరక, మానసికంగా ధృడత్వానికి ఉపయోగ పడతాయని చెప్పారు. ఎంపికైన వారిని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రామారావు, ఎంసీఏ హెచ్‌ఒడి నవీన్, ఎంబీఏ హెచ్‌ఒడి సితార అభినందించారు.

ఆమె అరెస్టు కోసం రాష్ట్రం ఎదురు చూస్తోంది

ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

ప్రజాశక్తి-చిలకలూరిపేట



మాజీ మంత్రిని ఎప్పుడు అరెస్టు చేస్తారా? అని రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారని, తప్పు చేయనప్పుడు, అవినీతికి పాల్పడనప్పుడు ఉలుకెందుకని విడదల రజినీని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రశ్నించారు. అవినీతిపై కోర్టుకెళ్లిన వారికి డబ్బులెందుకు వెనక్కు ఇచ్చారని ప్రశ్నించారు. ఈ మేరకు స్థానిక చెరువు వద్ద తాగునీటి స్టోరేజ్ ట్యాంకును సోమవారం పరిశీలించిన ఎమ్మెల్యే రూ.40 లక్షలతో ఏర్పాటు చేసిన మోటార్లను ప్రారంభించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి సోమేపల్లి సాంబయ్య ఆరు సార్లు, తాను ఆరు సార్లు పోటీ చేశామని, తమపై సొంతపార్టీ వారు హైకోర్టును ఎప్పుడైనా ఆశ్రయించారా? అని అడిగారు. అవినీతి మంత్రిగా రజినీ పేరుపడ్డారని, ఎవరిపైనా లేనన్ని ఆరోపణలు ఎందుకొచ్చాయో ఆలోచించుకోవాలని అన్నారు. చేయాల్సిందంతా చేసి ఇప్పుడు ఎంపీ శ్రీకృష్ణదేవరాయలుపై పూనకం వచ్చినట్లు మాట్లాడితే ప్రజలేమీ నమ్మరన్నారు.

ఏ పని కావాలన్నా ఒక రేటు

పసుమర్రు గ్రామంలోని గొర్రెల మండే వద్ద రహదారికి అడ్డంగా గోడను కట్టి రూ.కోట్లు డిమాండ్ చేశారని మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ విడదల లక్ష్మీనారాయణపై 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు ఆరోపణలు చేశారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తనకు వైస్ చైర్మన్ పదవి ఇస్తామని మాజీ మంత్రి రజిని, ఆమె పిఎ దొడ్డ రామకృష్ణ రూ.10 లక్షలు ఖర్చు చేయించారని, ఆ తర్వాత ఎగతాళిగా మాట్లాడారని అన్నారు ఆమె వద్ద ఏ పని కావాలన్నా ఒక రేటు ఉండేదని చెప్పారు. మూడు జెడ్‌పిటిసి స్థానాలను ఒకే సామాజిక తరగతికి అమ్ముకున్నారని ఆరోపించారు.



మాట్లాడుతున్న 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు

మొటూరు వాహన చట్టాలను రద్దు చేయాలని నిరసన

ప్రజాశక్తి - మంగళగిరి

డ్రైవర్ల మెడపై ఉరితాడుగా ఉన్న భారతీయ న్యాయ సంహిత 2023 చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని కోరుతూ ఢిల్లీలో జరుగుతున్న నిరసన కార్యక్రమానికి సంఫీుభావం తెలియజేస్తూ సోమ వారం మంగళగిరి పట్టణంలోని మందడం ఆటో స్టాండ్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మోటారు వాహనాల చట్టాన్ని రద్దు చేయాలని అన్నారు. డ్రైవర్ల పై భారీ మొత్తంలో పెనాల్టీలు వేసే జి.ఓ నెం.21 ని, అదేవిధంగా జైలు శిక్షలు, లక్షలలో జరిమానాలు విధించాలని తీసుకువచ్చిన న్యాయ సంహిత బిఎస్ఎన్ చట్టం సెక్షన్ 106(1), (2)రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్షుడు వై కమలాకర్, స్టాండ్ నాయకులు సుదర్శన్, జోసఫ్, జల్సా, కోటేశ్వరరావు, రమేష్, జోసఫ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు

డ్రైవర్ల పాలిట ఉరితాడులా మారిన జీవో నెంబర్ 21ని రద్దు చేయాలని కోరుతూ సి ఐటియు రాజధాని డివిజన్ కమిటి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక లైబ్రరీ సెంటర్ లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం భాగ్యరాజు మాట్లాడుతూ డ్రైవర్లు ఆటోలు, లారీలు,మినీ ట్రక్కులు, ట్రాక్టర్లు, క్యాబ్‌లు లాంటి వాహనాలను ఫైనాన్స్ ద్వారా రుణాలు తీసుకొని జీవనం సాగిస్తుంటే అది కూడా లేకుండా చేయటం కోసం కేంద్ర ప్రభుత్వం జీవో నెంబర్ 21 తీసుకువచ్చి వారిని ఇబ్బందులకు గురి చేయడం దారుణమని అన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఆర్‌టిఓ వ్యవస్థ మొత్తాన్ని ప్రైవేటు కాంట్రాక్టర్లకు అప్పజెప్పడం జరిగిందని దీంతో వాహనాలకు బ్రేక్ చేయా లన్నా, లైసెన్సులు తీసుకోవాలన్నా ఇబ్బందులకు గురికా వాల్సి వస్తుందని చెప్పారు. టోల్ టాక్స్ లను విపరీతంగా పెంచుతూ ప్రభుత్వం జీవో తీసుకువచ్చిందని అన్నారు. ఒకపక్క రోడ్డు టాక్స్ లు విపరీతంగా పెంచుతూ మరో ప్రక్క టోల్ ఛార్జీలను సైతం పెంచడం ద్వారా డ్రైవర్లు తమ వృత్తిని కూడా మానేసే పరిస్థితి రాబోతుందని, అదే జరిగితే డ్రైవర్ల కుటుంబాలు గడిచే పరిస్థితి కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైవర్ల పాలిట ఉరితాడులా మారిన జీవో నెంబర్ 21 ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో సిఐటియు డివిజన్ అధ్యక్షులు ఎం రవి, మదర్ థెరిసా ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జె నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.


మంగళగిరిలో


తుళ్లూరులో


తాడేపల్లిలో


ఫిరంగిపురంలో

ప్రజాశక్తి- తాడేపల్లి

రవాణా రంగంలో ఆటోలు, ట్రక్కులు, లారీలు వాహనాలు ప్రభుత్వ ఆధ్వర్యంలోనే తనిఖీలు నిర్వహిం చాలని సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు కోరారు. సోమవారం మణిపాల్ హాస్పిటల్ దగ్గర ఆటో స్టాండ్‌లో ఆటో కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రభుత్వం దుర్మార్గంగా తీసుకొచ్చిన జీవో నెంబర్ 21ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్ (ఏటిఎస్) ప్రభుత్వ ఆధ్వర్యంలోని నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కొట్టే కరుణాకర్ రావు, పల్లె కృష్ణ, ఎస్ఎం భాషా, కోటి, కార్మికులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం

ఫిరంగిపురం మండల కేంద్రంలోనూ, పొనుగుపాడు గ్రామంలోనూ ఆటో, ట్రాలీ డ్రైవర్ల మెడపై ఉరితాడుగా ఉన్న భారతీయ న్యాయ సంహిత 2023 చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని ఆటో వర్కర్స్ నిరసనతెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి షేక్ మస్తాన్వలి మాట్లాడుతూ అనేకమంది యువకులు ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగ అవకాశాలు లేక ఆటోలు, ట్రాలీ ఆటోలు నడుపుకుంటూ తన జీవనం సాగిస్తున్నారని అన్నారు. ప్రమాదవశాత్తు అనుకోని విధంగా మనిషి చనిపోతే వాహనం నడిపే డ్రైవరు నిర్లక్ష్యంగా నడిపాడనే సాకుతో పరోక్ష జైలు శిక్ష పది లక్షలు జరిమానా విధించే విధంగా ఈ భారతీయ న్యాయ సంహిత 2023 చట్టం ఉండటంవల్ల మోటార్ వాహనాలు డ్రైవర్ల కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయని అన్నారు. ఒకవైపు పెట్రోల్ డీజిల్ గ్యాస్ అధిక ధరలు ఉండుటవలన వీరి కుటుంబాలు సాగించడం కష్టంగా ఉందని అన్నారు. కనుక ప్రభుత్వం ఈ చట్టాన్ని వెంటనే ఉపసంహరించాలన్నారు. కార్యక్రమంలో ఫిరంగి పురం పొనుగుపాడు ఆటో కార్మికుల పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో కోకొల్లలుగా సమస్యలు

మండల కార్యాలయం వద్ద ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు


తహశీల్దార్ కార్యాలయాల వద్ద ఆందోళన - అధికారులకు వినతి పత్రాలు

ప్రజాశక్తి - పెదనందిపాడు

పెదనందిపాడు, కాకుమాను మండలాల తహశీల్దార్ కార్యాలయాల వద్ద సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ఆందోళనలు నిర్వహించి, తహశీల్దార్లుకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు మాట్లాడుతూ, ప్రజా చైతన్య యాత్రలలో భాగంగా ఈ రెండు మండలాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల్లో సమస్యలపై సర్వే నిర్వహించామని, ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ కాలనీలలో స్మశాన వాటిక సమస్యలు అధికంగా ఉన్నాయని, మురుగు నీటి సమస్య, ఇళ్ల స్థలాలు, కొత్త రేషన్ కార్డుల సమస్యలు అధికంగా ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ప్రధానంగా కాకుమాను ప్రభుత్వ ఆసుపత్రి ఎదురు నివసిస్తున్న 15 ఎస్టీ కుటుంబాలకు ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు వంటివి కూడా ఇంతవరకు ఇవ్వలేదన్నారు. గార్లపాడు వాగు కట్టమీద 30 సంవత్సరాల నుంచి 20 కుటుంబాలు నివసిస్తున్నాయని, వారికి వెంటనే ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. కొండపాటూరు ఎస్సీ స్మశాన వాటిక అభివద్ధి చేయాలని, స్మశానానికి అదనంగా ఒక ఎకరం స్థలం ఇవ్వాలని కోరారు. కొండ పాటూరు లోని ముస్లిమ్స్ స్మశాన వాటిక ఊరికి మధ్యలో ఉందని, ప్రజలు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ఊరి చివర స్థలం కేటాయించాలని కోరారు. కొమ్మూరు గ్రామంలో ఎస్సీ కాలనీలో సిమెంట్ రోడ్లు వేయాలని, మురుగునీటి పారుదల జరిగేటట్లు చూడాలని కోరారు. నాగులపాడు ఎస్టీ కాలనీలో ఒక ఇంటిలో మూడు, నాలుగు కుటుంబాలు వారు నివాసం ఉంటున్నారని, వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. కొత్తగా పెళ్లయిన వారికి రేషన్ కార్డులు మంజూరు కావడం లేదన్నారు. అర్హులైన వారికి సామాజిక పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్టీ కాలనీలో మంచినీటి సమస్య ఉందని ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించాలని కోరారు. రైతులు పండించిన మిర్చి, పొగాకు, శనగ పంటలకు మద్దతు ధరలు కల్పించాలని కోరారు. శనగ, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. గుంటూరు ఛానల్, నల్లమడ వాగు ఆధునీకరణ పనులకు వెంటనే నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారం చేయకపోతే, భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని రామారావు తెలిపారు. అనంతరం కాకుమాను తహసిల్దార్ బి వెంకట స్వామి, పెదనందిపాడు డిప్యూటీ తహశీల్దార్ షేక్ కరిముల్లా లను కలిసి సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాలు అంద జేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు, కొత్త వెంకట శివరావు, జంపని రామారావు, ముద్దన వెంకటేశ్వర్లు, దేవరకొండ శ్రీనివాసరావు, నల్లమోతు రాజేంద్ర, మర్రి లక్ష్మి, షేక్ షమీ, పి భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



కాకుమాను తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళనలో మాట్లాడుతున్న పాశం రామారావు


పెదనందిపాడు డిప్యూటీ తహశీల్దార్ కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

వక్ఫ్ చట్ట సవరణను వ్యతిరేకిస్తూ ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వక్ఫ్ చట్టసవరణ వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వం విధానాలను నిరసిస్తూ ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ముస్లింలు ధర్నా నిర్వహించారు. ముస్లింలకు సంబంధించిన హక్కులను కాలరాసే విధానాలను మానుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకుడు షేక్ మస్తాన్ వలి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా ఈ చట్టసవరణకు పూనుకుందన్నారు.భారతదేశంలోని ముస్లింలకు భారతమాతపై గౌరవం లేదని ఆర్ఎస్ఎస్ తప్పుడు ప్రచారం చేసి ఈ చట్టసవరణకు పూనుకుందన్నారు. ఆర్ఎస్ఎస్ వారి కన్నా ముస్లింలకే ఎక్కువగా దేశ భక్తిఉందన్నారు. ఈ కార్యక్రమంలో జియాఉర్ రహమాన్, ఎంఎ చిష్టి తదితరులు పాల్గొన్నారు.



ధర్నాలో మాట్లాడుతున్న షేక్ మస్తాన్ వలి



తాగునీటి సమస్య లేకుండా చేస్తాం

ఎమ్మెల్యే గళ్లా మాధవి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. సోమవారం గుంటూరు 21, 28వ డివిజన్ లలో రూ. 1.97 కోట్ల అభివద్ధి పనులకు మాధవి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ వేసవిలో తాగునీటి సమస్యను అధిగమించేందుకు అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్టు తెలిపారు. స్థానిక చుట్టుగుంట ఒక బైక్ షో రూం వద్ద కల్వర్టు ఏర్పాటు కోసం లైనింగ్‌ను మార్చడం వల్ల ముంపు సమస్య పెరిగిందన్నారు. ఈ సమస్యను గుర్తించి, పరిష్కార మార్గాలు అన్వేషించగా ఈ లైనును పొడిగించడమే పరిష్కారంగా భావించానని అందువల్ల పలు ఆయా ప్రాంతాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉండదన్నారు. ఏటి అగ్రహారం వద్ద కూడా డ్రైనేజీ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. రాబోయే వర్షాకాలంని దష్టిలో ఉంచుకొని రోడ్లు డ్రైన్లు సిల్టేషన్ పనుల మీద దృష్టి సారించామన్నారు.

విడదల రజనిపై విమర్శలు

వైసిపి హయంలో అనేక విధాలుగా అవినీతికి పాల్పడిన మాజీ మంత్రి విడదల రజనీ కూటమి ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే మాధవి ధ్వజమెత్తారు. అధికారంలో ఉన్నప్పుడు ఎవరినీ లెక్కచేయకుండా అహంకా రంతో వ్యవహరించి అధికారులను అడ్డుపెట్టుకుని దోచుకున్న ఆమె ఇప్పుడు నీతి వ్యాఖ్యాలు బోధిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలు చేస్తే వైసిపి నాయకులు ఒక్కరూ కూడా మిగలరని తెలిపారు.



రెండు నెలలుగా ఉపాధి హామీ కూలి రాలేదు

దావులూరులో సిపిఎం ప్రజాచైతన్యయాత్రలో గ్రామస్తులు

ప్రజాశక్తి - కొల్లిపర

ఉపాధి హామీ పనులకు సంబంధించి రెండు నెలలుగా బిల్లులు రావడం లేదని పిల్లి ఫ్రాన్సిస్ సిపిఎం బృందం వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం బృందం కొల్లిపర మండలం దావులూరు గ్రామంలో సోమవారం సిపిఎం బృందం సభ్యులకు గ్రామస్తులు పలు విషయాలు తెలిపారు. గుండెరు డ్రైన్ క్రింద సాగు చేసుకుంటున్న పేద ఎస్సీ రైతులకు బోర్లు వేసి నీటి సదుపాయం కల్పించాలని, ఏప్రిల్ నెలకు జొన్న మొక్కజొన్న పనులు అయిపోతాయి కావున మే నెల నుంచి పనుల కోసం వలసలు పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం.శివసాంబిరెడ్డి కోటా చంద్రశేఖర్ ముక్కంటి జిలుగు పాల్గొన్నారు

ప్రజాశక్తి - పెదనందిపాడు

సిపిఎం ప్రజాచైతన్యయాత్ర బృందానికి నాగులుపాడులో పలు సమస్యలను గ్రామస్తులు తెలిపారు. విద్యుత్ బిల్లు రూ.800 వచ్చేదని, స్మార్ట్ మీటర్ బిగించి వెళ్లిన తరువాత వచ్చిన బిల్లు దాదాపు రూ.9,887 వచ్చిందని వినియోగదారులు సాయి సుధారాణి వాపోయారు. సమస్య గురించి మండల విద్యుత్ శాఖ కార్యాలయం వద్దకు వెళ్లి అడగగా, స్మార్ట్ మీటర్లు బిగించే విషయం మాకు సంబంధం లేదని, ప్రైవేటు వ్యక్తులు వచ్చి బిగిస్తున్నారని నిర్లక్ష్యంగా తెలియజేశారు. అధిక బిల్లు గురించి చెప్పగా, మేము ఏమి చేయలేమని, బిల్లు చూపిస్తే తప్పనిసరిగా కట్టాలని చెప్పారు.ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. మండలంలో పలు ప్రాంతాల్లో ఈ సమస్య ఉందని స్థానికులు తెలిపారు.

అట్టడుగు వర్గాల ఆర్థిక పరిపుష్టి కోసమే పీ-4 విధానం : ప్రత్తిపాటి

ప్రజశక్తి-చిలకలూరిపేట

అట్టడుగు వర్గాల ఆర్థిక పరిపుష్టి కోసమే ప్రభుత్వం ఉగాది రోజున పీ-4 ప్రారంభిస్తోందనీ, ఈ విధానంతో పేదల జీవితాలు ఆర్థికంగా బాగుపడతాయని, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సోమవారం ఆయన పట్టణంలోని 36, 37 వార్డుల్లో అధికారులు, కౌన్సిలర్లు ఏర్పాటు చేసిన పీ-4 విధి విధానాలకు సంబంధించిన వార్డుసభల నిర్వహణలో పాల్గొన్నారు. చంద్రబాబు దేశంలో ఎక్కడాలేని నూతన విధానాన్ని రాష్ట్రంలో ప్రారంభించ బోతున్నారని అన్నారు. ఈ సందర్భంగా జరుగుతున్న పీ-4 లబ్ధి దారుల కుటుంబాల ఎంపికను స్వయంగా పరిశీలించి మాట్లాడుతూ పేదరికం లేని సమాజం కోసం చంద్రబాబు ఏవిధంగా తపన పడుతున్నారో ప్రతి ఒక్కరు ఆలోచించాలని, మనసుంటే మార్గం ఉంటుందని ప్రత్తిపాటి సూచించారు. పూర్ టూ రిచ్ విధానం అంటే పేదల్ని ధనికుల్ని చేయడమేనని, దాని కోసం ఆర్థికంగా స్థితిమంతులైన వారు పేదవర్గాలకు అవసరమైన విద్య, వైద్యం, ఉపాధి కల్పనకు తమవంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. ప్రతి కౌన్సిలర్ తమ వార్డుల్లోని పేద కుటుంబాల పూర్తి సమాచారం సేకరించాలని, ఆ వివరాలను అదేవార్డుల్లో ఉండే ధనికులు, పారిశ్రామికవేత్తలు, సామాజిక బాధ్యత ఉన్నవారికి తెలియ చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, జనసేన ఇన్చార్జి తోట రాజా రమేష్, వైస్ చైర్మన్ గోల్డ్ శ్రీను, టీడీపీ నాయ కులు షేక్ టీడీపీ కరీముల్లా, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, కౌన్సిలర్‌లు, మున్సిపల్ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



సభలో పాల్గొన్న కౌన్సిలర్లు, ప్రజలు



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు



జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న ప్రముఖ కవి కరీముల్లా

కుసుమ ధర్మన్న జయంతి వేడుకలు

ప్రజాశక్తి - వినుకొండ

విజయవాడలో ఈ నెల 23న నా బుక్ సొసైటీ హాల్‌లో బహుజన రచయితల వేదిక, సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో తొలి దళిత కవి కుసుమ ధర్మన్న జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రముఖ కవి కరీముల్లా పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ కుసుమ ధర్మన్న తొలి తరం దళిత కవి, జాతీయోద్యమంలో పాల్గొని ప్రజలను చైతన్య వంతులను చేసిన గొప్ప దేశ ప్రేమికుడని చెప్పారు. జయభేరి అనే పత్రికను స్థాపించి సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతికి, నిమ్నోన్నత భావాలను రూపుమాపేందుకు కృషి సల్పారని అన్నారు. కరీముల్లా మాట్లాడుతూ కుసుమ ధర్మన్న సాహిత్యం సామాజిక అసమానతలను ప్రశ్నించిందని చెప్తూ అంబేడ్కర్ చేత సత్కారం సైతం పొందారని విశ్లేషించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కవయిత్రి, ప్రొఫెసర్ చల్లపల్లి స్వరూపరాణి, సాహితీ విమర్శకులు లక్ష్మీ నరసయ్య, పేరూరు మురళీకుమార్, కవి కోలాటి, తంగిరాల సోని,నేలపూరి రత్నాజీ, శ్యామ్యూల్ రాజ్ అరసం శిఖా ఆకాష్ పాల్గొన్నారు.

భగత్ సింగ్, రాజ్‌గురుసుఖదేవ్‌ల వర్ధంతి

ప్రజాశక్తి - వినుకొండ

సిపిఐ ఎం.ఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్‌గురుసుఖదేవ్ 94వ వర్ధంతిని పురస్కరించుకొని వినుకొండ ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ ఏనుగుపాలెం రోడ్డులో పట్టణ ప్రధాన కూడళ్లలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించిన సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ నాయకులు అనంతరం వారు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ ఒక ప్రత్యేక గుర్తింపును పొందారని. బానిసత్వం సంకెళ్లను ఛేధించి స్వేచ్ఛ, స్వతంత్రం కావాలని తెల్లోళ్ళను తరిమికొట్టిన భరతమాత ముద్దుబిడ్డ భగత్ సింగ్ అన్నారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ లిపరేషన్ పార్టీ వినుకొండ పట్టణ కార్యదర్శి షేక్ ఫిరోజ్, మండల కార్యదర్శి ధూపాటినాని, మునగపాటి ప్రసాద్, నాగేశ్వరరావు థామస్, దావీదు, సంఘం దుర్గాప్రసాద్, కామా వెంకటేశ్వర్లు, పల్లపాటి భాస్కర్, పంది చిన్న కష్ణయ్య, దేవన బోయిన ఆంజనేయులు, చిన్న కొండలు పాల్గొన్నారు.

కడుపు నొప్పి తాళలేక మహిళ మృతి

ప్రజాశక్తి - యడ్లపాడు



మృతి చెందిన భార్గవి

బోయపాలెం గ్రామానికి చెందిన వడ్డెపల్లి భార్గవి కడుపు నొప్పి తళలేక ఉరివేసుకుని మృతి చెందినట్లు మృతురాలి బంధువులు తెలిపారు. భార్గవికి 2018లో అశోక్ అనే వ్యక్తితో వివాహ మైంది. వీరికి ఇద్దరు మగపిల్లలు. అశోక్ ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. భార్గవి సంవత్స రం నుంచి కడుపు నొప్పితో బాధపడుతోంది. చికిత్స చేయిం చినా నొప్పి తగ్గకపోవడంతో పలుమార్లు చనిపోవాలని చెప్తుం డేదని బంధు వులు తెలిపారు. ఆదివారం సాయంత్రం భార్గవి ఆడపడచు భర్త బాలాజీ మృతురాలి తల్లికి ఫోన్ చేసి ఉరివేసు కుని మరణించినట్లు సమాచారం అందించడంతో వారు బోయ పాలెం వచ్చారు. మృతురాలి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

విద్యుత్ అధికారులతో సమీక్షాసమావేశం

ప్రజాశక్తి - మాచర్ల :

స్థానిక మాచర్ల డివిజన్ కార్యాలయం నందు సోమవారం విద్యుత్ అధికారుల సమీక్షాసమావేశం నిర్వహించారు. పల్నాడు సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ డాక్టర్ పత్తిపాటి విజయ్ కుమార్, సీనియర్ ఎకౌంట్స్ ఆఫీసర్ బి. వెంకటేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్. సింగయ్య లు పాల్గొని విద్యుత్ రెవెన్యూ కలెక్షన్స్ గురించి, ఇతర డిపార్టుమెం ట్లకు చెందిన పనుల గురించి సమీక్ష చేశారు. సమావేశానికి డివిజన్‌కు సంబం ధించి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్, అసిస్టెంట్అకౌంట్ఆఫీసర్స్ హాజరయ్యారు.

బ్రాహ్మణ భవనానికి చీఫ్ విప్ జీవీ రూ.2 లక్షలు సాయం

ప్రజాశక్తి - వినుకొండ

నియోజకవర్గంలో నిర్మాణంలో ఉన్న బ్రాహ్మణ భవనానికి ప్రకటించిన మేరకు విప్ జీవీ ఆంజనేయులు రూ.2లక్షలు అందజేశారు. అపరకరమల సత్రానికి ముఖ్యమంత్రి ద్వారా రూ.25 లక్షలు నిధులు తెచ్చి పనుల పూర్తికి సహకరిస్తామన్నారు. సోమవారం వినుకొండలోని చీఫ్ విప్ కార్యాలయంలో తనను కలిసిన బ్రాహ్మణ సంఘాలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో బ్రాహ్మణ సంక్షేమం కోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు. బ్రాహ్మణ సంఘ అభివద్ధి కోసం జరుగుతున్న భవన నిర్మాణానికి కావాల్సిన అనుమతులు కూడా వేగంగా వచ్చేలా ఆర్డీవో, తహశీల్దార్ తో మాట్లాడతానని తెలిపారు. స్థలం, ఇల్లు లేని పేద బ్రాహ్మణులకు టిడ్కో ఇళ్లు ఇచ్చేలా చూస్తామని కూడా ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. తమ వినతులపై సానుకూలంగా స్పందించిన చీఫ్ విప్ జీవీకి ఈ సందర్భంగా బ్రాహ్మణ సంఘ పెద్దలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం తరపున పీవీ సురేష్ బాబు, జీవీ రమణరావు, కేసనపల్లి సుబ్బారావు, గాలి శ్రీనివాసరావు, జి.మాధవరావు, బొగ్గరం బుచ్చిరాజు, సీహెచ్ భవానీ శంకర్, బి.రవికుమార్, జనార్ధనచార్యులు, శ్రీనివాస్ శర్మ, వి.చంద్రశేఖర్, రఘు మాస్టర్, గాలి శ్రీ కష్ణయ్య, మంత్రిరాజు సత్యనారాయణ పాల్గొన్నారు.



ఆంజనేయులుకి వినతిపత్రం అందజేస్తున్న బ్రాహ్మణులు

బేస్‌బాల్ పోటీలకు శ్రీను ఎంపిక

ప్రజాశక్తి - వినుకొండ



బోధనం శ్రీను

గంగినేని కళ్యాణి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి బోధనం శ్రీను అంతర విశ్వవిద్యాలయ ఆల్ ఇండియా ఇంటర్ యూని వర్సిటీ బేస్ బాల్ పోటీలకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం తరపున యూనివర్సిటీ స్థాయి జట్టుకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే. శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు అంతర్ కళాశాలల బేస్ బాల్ పోటీలలో పోటీలలో పాల్గొని ప్రతిభ చూపించి యూనివర్సిటీ స్థాయి జట్టుకు ఎంపిక అవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. బఎంపికైన విద్యార్థి పంజాబ్ యూనివర్సిటీ చండీగర్‌లో జరగనున్న అంతర విశ్వవిద్యాలయాల పోటీల్లో పాల్గొంటారని ప్రిన్సిపాల్ తెలిపారు.



విద్యుత్ బిల్లుల చెల్లింపు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న విజయ్‌కుమార్

విద్యుత్ బిల్లుల చెల్లింపు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - మాచర్ల రూరల్ :

మాచర్ల విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలోని విద్యుత్ కార్యాలయంలో నూతన విద్యుత్ బిల్లుల చెల్లింపు కేంద్రాన్ని సోమవారం పల్నాడు సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ పత్తిపాటి విజయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత బిల్లులు చెల్లింపు కేంద్రం రెండో అంతస్తులో ఉండేదని దాంతో వృద్ధులు, మహిళలు పైఅంతస్తు కొచ్చి విద్యుత్ బిల్లులు చెల్లించేందుకు ఇబ్బందులు పడేవారని అది గమనించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సింగయ్య, ఏడిఏ రామయ్య ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడంతో బిల్లులు చెల్లింపు కేంద్రం గ్రౌండ్ ఫ్లోర్లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

వ్యర్థ రహిత గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దాలి : ఎంపీడీఓ



వర్మీ కంపోస్ట్ తయారీపై అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మండలంలో అన్ని గ్రామ పంచాయతీలను వ్యర్థరహిత గ్రామపంచాయతీలుగా తీర్చితేందుకు ప్రజల భాగస్వామ్యంతో నే సాధ్యమవుతుందని సత్తెనపల్లి ఎంపీడీఓ బండి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం సత్తెనపల్లి మండలం నందిగామ గ్రామంలోని ట్రైనింగ్మోడల్ ఎస్ డబ్ల్యూ పీసిషెడ్‌లో సత్తెనపల్లి నియోజకవర్గంలోని నాలుగు మండలాలలోని గ్రామ పంచాయతీల కార్యదర్శులు, క్లాప్ మిత్రాలు, షెడ్ మిత్రాలకు శానిటేషన్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై శిక్షణ కార్యక్రమాలను ఎంపిడిఓ బండి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ స్వచ్ఛత కార్యక్రమాల ప్రాధాన్యతను, వ్యర్థ రహిత గ్రామ పంచాయతీలుగా ఎలా మారాలో వివరించారు. సర్పంచ్ బలిజేపల్లి రమాదేవి విజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామాలు పరిశుభ్రత బాట పట్టాలని పిలుపునిచ్చారు. ఈఓపీఆర్ ఆర్‌డి ఎ. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛత లక్ష్యాలను చేరుకోవడంలో ప్రజల పాత్ర కీలకం అని పేర్కొన్నారు. గుంటూరు జిల్లా పరిషత్ డీపీఆర్ సి, డీ నాగేశ్వరరావు బిన్ - బ్యాగ్ విధానంలో ఇంటింటి నుండి చెత్త సేకరణ, వర్మి కంపోస్టు తయారీ విధానం గురించి వివరించారు. కార్యక్రమంలో మాజీ యార్డు చైర్మన్ ఆళ్ళ సాంబయ్య పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

టీబి రహిత భారత్‌కు సహకరించండి

వైద్యాధికారులు ధనుష్, మహమ్మద్ షాద్, సిరి చందన

ప్రజాశక్తి - క్రోసూరు

ప్రపంచ టీబి వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం పల్నాడు జిల్లా క్రోసూరు మండలం క్రోసూరులో పిహెచ్సి ఆధ్వర్యంలో ప్రదర్శన, అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సదస్సు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి అమరావతి బస్టాండ్ మీదగా ఎన్టీరామారావు విగ్రహం వరకు సాగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన అవగాహన సదస్సులో వైద్య అధికారులు ధనుష్, షాద్, సిరి చందన మాట్లా డారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీబి వ్యాధి నివారణ సామాజిక బాధ్యత గా ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించాలని టీబి నివారణకు కృషి చేయాలని వారు పిలుపు నిచ్చారు. 20 మంది క్షయ రోగులకు పౌష్టికాహారం కిట్‌లను ఆరోగ్య కార్యకర్త హైమావతి వారి తండ్రి సూరే జయరావు జ్ఞాపకార్థం విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్, సిహెచ్ఓ సాంబశివ రావు, సీనియర్ టీబి ట్రీట్మెంట్ సూపర్వైజర్ బి సౌజన్య, ఆరోగ్య పర్యవేక్షకుడు శివుడు, ఆరోగ్య కార్యకర్తలు, మిడ్ లెవెల్‌హెల్త్ ప్రొవైడర్లు, ఆశాకార్యకర్తలు, ల్యాబ్ టెక్నీషియన్ ప్రభాకర్ రావు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న మెడికల్ సిబ్బంది

ప్రజాశక్తి - వినుకొండ

"వరల్డ్ టీబీ డే" వినుకొండ ప్రభుత్వాసుపత్రిలో ప్రపంచ టిబి దినోత్సవం నిర్వహించారు. ఆస్పత్రి ఆవరణలో ఎన్‌ఎస్పి. యుపిహెచ్‌సి, ఆశాలు, ఏఎన్‌ఎంలు, డాక్టర్స్ హనుమన్ నగర్ యూ పి హెచ్ సి సిబ్బంది మరియు వినుకొండ సిహెచ్ సి. డాక్టర్స్ ఏఎన్ఎంఎస్ ఆశాలు పాల్గొని మానవహారంగా నిలుచుని టీబిపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో వినుకొండ సిహెచ్ సీసూపరింటెండెంట్ అబ్దుల్ రజాక్ డాక్టర్ సౌమ్య సుధా స్రవంతి ఎస్కే సుభాని ఎన్ రాజేశ్వరరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిడిఓ శ్రీనివాసరావు

ఘన పదార్థాల నిర్వహణ కేంద్రంలో శిక్షణా కార్యక్రమాలు

ప్రజాశక్తి - క్రోసూరు

క్రోసూరు మండలం క్రోసూరు గ్రామంలో ఘన పదార్థాల నిర్వహణ కేంద్రంలో సోమవారం నుండి శిక్షణా కార్యక్రమాలు జరుగుతున్నాయని క్రోసూరు మండల ఎంపిడిఓ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రోసూరు మండలం లోని ఏడు గ్రామ పంచాయతీలకు సంబంధించిన పంచాయతీ కార్యదర్శులు గ్రీన్ అంబాసిడర్, గ్రీన్ గార్డులకు శిక్షణ ఇచ్చామన్నారు. మంగళ బుధ వారాల్లో పెద్దకూరపాడు మండలంలోని ఈవోపీఆర్ అండ్ ఆర్డి పంచాయతీ కార్యదర్శులు గ్రీన్ అంబాసిడర్ గ్రీన్ గార్డులకు, శుక్ర, శనివారాల్లో అమరావతి సిబ్బందికి శిక్షణ ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ వెంకటేశ్వరరావు, సెక్రటరీ వెంకయ్య, పాల్గొన్నారు.



దీక్షలో కూర్చున్న కార్మికులు

111వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

ఏసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చట్టపరంగా, తమకు న్యాయంగా రావలసిన బకాయిల కోసం చేస్తున్న దీక్షలు సోమవారానికి111వ రోజుకు చేరుకు న్నాయి. దీక్షలో ఎస్.కె సుభాని, కె హగ్గయ్య, ఎం సుబ్బారావు, వై యెహోషువ, సాంబశివరావు కూర్చున్నారు. దీక్షలను యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్, కే ఆదినారా యణ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ యాజ మాన్యాన్ని తమ భిక్ష అడగడం లేదనికార్మికుల కష్టార్జితం తో కోట్ల రూపాయల ఆస్తిలో తమ వాట తమకు ఇమ్మం టున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఎం.ఆశీర్వాదం, గురవయ్య, డి మాణిక్యరావు, బిదానయ్య, ఆర్ ఇస్రాయెల్, ఎస్ కే భాష, జె వెంక టేశ్వర్లు, ఎం శివకుమారి, టి దుర్గా భవాని, ఎస్కేమంబి, డి రమణ, వి రిబ్కా, డి నాగమల్లేశ్వరి పాల్గొన్నారు.



మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలో పని చేస్తున్న మున్సిపల్ పర్మినెంట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మంగళగిరి తాడేపల్లి నగరపాల సంస్థ యూనియన్ కమిటీ ఆధ్వర్యం లో కార్పొరేషన్ కమిషనర్‌ను కలిసి వినతి పత్రం అంద జేశారు. పర్మినెంట్ కార్మికులకు చెప్పులు, సబ్బులు, నూనె లు, యూనిఫామ్, ఇంక్రిమెంట్, డిఎ సమస్యలు పరిష్క రించాలని వినతిపత్రంలో కోరారు. శానిటేషన్ విభాగం లో పనిచేసే కార్మికుల సమస్యలు సంవత్సరాల తరబడి పరిష్కారానికి నోచుకోకుండా ఉన్నాయని వివరించారు. కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి ఎస్.ఎస్ చెంగయ్య, సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ, యూనియన్ నాయకులు జె శ్రీనివాసరావు, బి రమణమ్మ, ఎన్ శివపార్వతి, కే తిరుపతమ్మ, ఎన్ వెంకటేశ్వర్లు, పి పద్మ, పి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

క్షయపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి మంగళగిరి : ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం మంగళగిరి పట్టణంలో క్షయపై అవగాహన ర్యాలీ జరిగింది. ప్రభుత్వ ఆసుపత్రి నుండి ర్యాలీ ప్రారం భమై కార్పొరేషన్ కార్యాలయం వరకు కొనసాగింది. ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ పిస్పేహరాజ్ మాట్లా డుతూ పట్టణ పరిధిలో 80టీబీ కేసులు ఉన్నాయని తెలిపారు. వారికి ఇంటికి వెళ్లి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లుగా తెలిపారు. ర్యాలీ కార్యక్రమంలో ప్రొఫెసర్ శాంతిసింగ్, ఎయిమ్స్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీమంత కుమార్‌దాస్, డీన్ అకాడమిక్స్ డాక్టర్ ధనస్సు, ప్రిన్సిపాల్ నర్సింగ్ కాలేజ్ ఎయిమ్స్ ప్రొఫెసర్ రాజు డాక్టర్ ఎస్ సత్యనారాయణ, డాక్టర్ పి శ్రీనివాసన్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి చేబ్రోలు : ఉపాధ్యాయులు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, రావలసిన కరువు భత్యము ఇవ్వాలని, పిఆర్‌సి కమిటీని త్వరగా నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ గిల్డ్ పక్షాన కోరడం జరిగిందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ ఖయ్యూంబాషా, రాష్ట్ర అధ్యక్షులు డి.సురేష్ కుమార్ ఒక ప్రకటనలో కోరారు. కమిటీ నియమించే వరకు మధ్యంతర భృతిని ప్రకటించాలని ఏపిటి గిల్డ్ డిమాండ్ చేస్తోందని పేర్కొన్నారు.

రాజధాని పారిశుధ్య కార్మికులకు జీతాలు సక్రమంగా చెల్లించాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు



నిరసన తెలుపుతున్న పారిశుధ్య కార్మికులు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని ప్రాంతంలో విధులు నిర్వర్తిస్తున్న పారిశుధ్య కార్మికులకు జీతాలు సక్రమంగా చెల్లించాలని సిఐటియు రాష్ట్ర నేత సిహెచ్ బాబురావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ ఉన్న ఫిబ్రవరి నెల జీతం వెంటనే చెల్లిం చాలన్నారు. పారిశుధ్య కార్మికులను ఆప్కాసులోకి తీసుకొని జీతాన్ని రూ.21 వేలకు పెంచాలని, నిలిపివేసిన రాజధాని సామాజిక పెన్షన్ పునరుద్ధరించాలని కోరారు. సోమవారం తుళ్లూరులో పని విరామసమయంలో సిఐటియు ఆధ్వర్యం లో పారిశుధ్య కార్మికులు తమ సమస్యల పరిష్కారం కొరకు నిరసన తెలిపారు. ఈ నిరసనకు బాబురావు, రాజధాని డివిజన్ నేత ఎం రవి మద్దతు తెలిపి మాట్లాడుతూ మార్చి 24 వచ్చినప్పటికీ రాజధానిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మి కులకు, అసెంబ్లీ, సచివాలయంలో పనిచేస్తున్న హౌస్ కీపిం గ్ కార్మికులకు ఫిబ్రవరి జీతం చెల్లించకపోవడం సరైనది కా దని అన్నారు. ఒకటో తారీకున జీతం చెల్లిస్తున్నామని ప్రభు త్వం ఒకవైపు చెప్తుతుండగా, పారిశుధ్య కార్మికులకు మాత్రం నెలల తరబడి చెల్లించకపోవడం, ఆందోళన చేస్తేనే జీతాలు చెల్లించడం ఆనవాయితీగా మారిందని అన్నారు. ఇప్పటికైనా ఏనెలకానెల సక్రమంగా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు నిలిపివేసిన రాజధాని సామా జిక పెన్షన్ జనవరి నుంచి ఇస్తున్నట్టు చెప్పి ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. అంగన్వాడీ, ఆశలకు నిలిపివేసిన రాజధాని సామాజిక పెన్షన్‌ను పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రమంతా పారిశుధ్య కార్మికులకు రూ.21 వేల జీతం ఇస్తూ రాజధాని అమరావతి నగరంలో మాత్రం కేవ లం రూ.12 లు మాత్రమే చెల్లించడం అన్యాయమనీ, వీరికి కూడా రూ 21 వేలు జీతం చెల్లించాలని వారు కోరారు.

నేడు ఎంటిఎంసి వద్ద ధర్నాజయప్రదం చేయండి : సిపిఎం

ప్రజాశక్తి మంగళగిరి

సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారానికై మంగళవారం ఉదయం 10 గంటలకు మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో ప్రజల పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి వివి జవహర్లాల్ పిలుపునిచ్చారు. సోమవారం మంగళగిరి సిపిఎం కార్యాల యంలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మంగళగిరి పట్టణంలో మూడు రోజులుగా సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎనిమిది బృందాలుగా ఏర్పడి ప్రజా చైతన్య యాత్రలు నిర్వహిం. మంగళగిరి పట్టణంలో ఒకటో వార్డు నుండి 7వ వార్డు వరకు ఫారెస్ట్ భూముల్లో, దేవా దాయ భూమిలో పేదలు ఇల్లు వేసుకుని నివాసముంటున్న పేదలందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొండపై వర్షంపడ్డప్పుడు ఇళ్లల్లోకి నీళ్లు వస్తున్నాయని, ఆ సమస్యను పరిష్కరించడానికి డ్రైన్ నిర్మాణం చేసి గౌతమ్ బుద్ధ రోడ్డు మెయిన్‌రోయిన్‌కు నీళ్లు పోయే విధంగా అనుసం ధానం చేయాలని కోరారు. తాగునీటి సమస్యను పరిష్క రించాలని కోరారు. అండర్ గ్రౌండ్‌డ్రైనేజీ నిర్మాణం ఏర్పాటు చేయాలని కోరారు. సిపిఎం సీనియర్ నాయకులు పి బాల కృష్ణ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా చంద్రబాబు నాయుడు చేనేత కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు జలపాలని కోరారు. సిపిఎం గుంటూరు జిల్లా నాయకులు ఎస్ఎస్ చెంగయ్య మాట్లా డుతూ పట్నంలో నిర్మించిన టిడ్కో గృహాలు నిర్మించి పేదల కు ఇచ్చారని తెలిపారు. లబ్దిదారులంతా నెల నెల 4000 రూపాయలు బ్యాంకులకు చెల్లించలేకపోతున్నారని, అవి రద్దు చేయాలని లబ్దిదారులు డిమాండ్ చేస్తున్నట్లుగా తెలిపారు. పెరిగిన విద్యుత్ చార్జీల వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శివర్గసభ్యులు బాలాజీ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు



తుళ్లూరులో సమావేశంలో మాట్లాడుతున్న చిష్టి




మంచికలపూడిలో కాగడాల ప్రదర్శన

భగత్‌సింగ్ జీవితం స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి - తుళ్లూరు

బ్రిటీష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాడి తమ ప్రాణాలను తృణప్రాయంగా భావించి ఉరి కొయ్యలకు ఉయ్యాల లూగిన అమరవీరులు భగత్ సింగ్, సుఖ దేవ్, రాజగురు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం ఎ చిష్టి, యుటిఎఫ్ నాయకులు షకీలా బేగం అన్నారు. ఆదివారం సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం రవి అధ్యక్షతన భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని తుళ్లూరులోని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రెడ్ బుక్ డే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ సోషలిస్ట్ రష్యా విప్లవోద్యమ నేత లెనిన్ రచించిన 'రాజ్యము-విప్లవం' అనే పుస్తకంలోని సారాంశాన్ని వారు వివరించారు. రాజ్యం పేదలు,బలహీనులపై దాష్టికం చేస్తూ,ధనవంతులకు ఏ విధంగా వత్తాసుగా వ్యవహరిస్తుందో ఉదాహరణలతో వివరించారు. బ్రిటీష్ సామ్రాజ్యవాదంకు వ్యతిరేకంగా ఆనాడు అమరవీరులు భగత్ సింగ్, సుఖ దేవ్, రాజ గురు లాంటివారు పోరాడి తమ ప్రాణాలను బలిదానం చేస్తే, ఈనాడు పాలకులు సామ్రాజ్యవాదులకు, పెట్టుబడిదారు లకు దాసోహం అంటున్నారని అన్నారు. హక్కులు అడిగిన వారిపై రాజ్య హింసకు పాల్పడుతున్నారని, కనీసం భావ ప్రకటనా స్వేచ్ఛను కూడా లేకుండా తీవ్రంగా అణచి వేస్తున్నారని అన్నారు. పోరాడితేనే హక్కులు సాధించుకోగలమని గుర్తుంచుకోవాలన్నారు.కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు జొన్నకూటి నవీన్ ప్రకాష్, కుంభా ఆంజనేయులు,షేక్ జానీ,కోటేశ్వరరావు, గ్రేస్ తదితరులు పాల్గొన్నారు.తొలుత భగత్ సింగ్ చిత్రపటానికి నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల : దుగ్గిరాల మండలం మంచికలపూడి గ్రామంలో యువజన సంఘం ఆధ్వర్యంలోసర్దార్ భగత్ సింగ్ 94వ వర్ధంతి సభను గ్రామంలో నిర్వహించారు ఈ సందర్భంగా డివై ఎఫ్ఐ మండల నాయకులు ఎం మహేష్ భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గ్రామస్తులు కాగడాలు చేతబట్టి పల్లె సెంటర్ నుండి పోతురాజుచెట్టు, మెయిన్ బజార్ మీదుగా మండల పరిషత్ హైస్కూల్ వరకు కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది వై స్టాలిన్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం దోపిడీ పీడనకు వ్యతిరేకంగా చిన్న వయసులోనే స్వాతంత్ర పోరాటంలో పాల్గొని ప్రాణాలర్పించారని, భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ జీవితాలను యువకుల జీవితాలను అధ్య యనం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. సిపిఎం దుగ్గిరాల మండల కార్యదర్శి జెట్టి బాలరాజు మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణం జరగాలని భగత్ సింగ్ కోరు కున్నాడని ఆ సమాజం కోసం నేటి యువత కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో వై.బ్రహ్మేశ్వరరావు, ఏ.పాములు, వెంకటేశ్వ రమ్మ, స్వర్ణగౌరీ,సునీత, ఎం.ఏసు పాదం, వై బాబు, జి.శ్రీనివాస్‌రావు, ఎన్ యోగేశ్వరరావు, శివ ఆంజనేయులు ఎం.శేషగిరి పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న మంత్రి మనోహర్

విజేతలకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి తెనాలి

స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహిం చిన స్వచ్ఛ చాలెంజ్ విజేతలకు సోమవారం రాష్ట్ర పౌరసర ఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. పురపాలక సంఘం పరిధిలోని 40 వార్డులకు సంబంధించిన వార్డు శానిటేషన్, ఎన్విరాన్మెంట్ సెక్రటరీలకు ఈనెల 20 నుంచి 22 వరకు స్వచ్ఛ్ చాలెంజ్ పోటీ లు నిర్వహించిన సంగతి తెలిసిందే. గెలుపొందిన 8,11,22 వార్డుల శానిటేషన్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలు, శానిటరీ సిబ్బం దికి బహుమతులు అందించి, పట్టణ స్వచ్ఛత సుందరీకరణలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో అసిస్టెంట్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్, చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక, కమిషనర్ బి శేషన్న, అసిస్టెంట్ కమిషనర్ బి లక్ష్మీపతి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండ్లో సౌకర్యాలు కల్పించండి

ప్రజాశక్తి తాడికొండ



వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

తాడికొండ ఆర్టీసీ బస్టాండ్‌లో కనీస సౌకర్యాలు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం మండల కార్యదర్శి చింతల భాస్కరరావు అన్నారు. సోమవారం తాడికొండ పంచాయతీ కార్యాలయంలోని జూనియర్ అసి స్టెంట్ కల్యాణికి వినతిపత్రాన్ని అందించారు. ఆయన మాట్లా డుతూ మహిళా ప్రయాణికులు మరుగుదొడ్లు లేక తీవ్ర అసౌక ర్యానికి గురవుతున్నారని అన్నారు. మరుగుదొడ్లు నిర్మించి ప్రయాణికుల అవసరాలు తీర్చాలని ఆయన కోరారు. కౌలు రైతు లకు కార్డులు ఇవ్వకపోవడంతో బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదని అన్నారు. గ్రామంలో డ్రైనేజీ సమస్య పరిష్కరించాలనీ, చెంచుకాలనీలో రోడ్లు నిర్మించాలనీ, తాడికొండ గురుకుల పాఠ శాల నుండి బడేపురం గ్రామం వరకు ఉన్న డొంక రోడ్డును తారు రోడ్డుగా మార్చాలని డిమాండ్ చేసారు. భాస్కరరావు వెంట రాజు, డేవిడ్ పాల్గొన్నారు.



విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లు అందజేస్తున్న దాతలు

విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి - చేబ్రోలు

సోమవారం వివేక హైస్కూల్ పొన్నూరులో నాల్గవ రోజు ఎస్ఎస్‌సి లెక్కల పరీక్ష రాసి బయటికి వచ్చిన విద్యార్థులకు ఉచితంగా చల్లటి మజ్జిగ పంపిణీ చేశారు. పరీక్ష రాసి అలసి బయటికి వచ్చిన విద్యార్థులకు చల్లటిమజ్జిగతో ఉపశమనం కలిగించేందుకు పొన్నూరు జిల్లా పరిషత్ హైస్కూల్ 1988-89 పూర్వ విద్యార్థుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. మన పొన్నూరు బ్లడ్‌వెల్ఫేర్ అసోసియేషన్ టీం ఆధ్వ ర్యం లో వివేక హైస్కూల్‌లో టెన్త్ ఎగ్జామ్స్ సెంటర్లో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యా ర్థులు ఎస్ఆర్ ప్రసాదం రఘురాంభాష, పొన్నూరు బ్లడ్ డోనర్స్ వ్యవ స్థాపక అధ్యక్షులు తిరుమలశెట్టి ఉమాశంకర్, ట్రెజరీ చిలక పాటి సింహాద్రి, ఈసీ మెంబర్ పోలిశెట్టి విజయ్‌కుమార్ పాల్గొన్నారు.



పోటీల్లో పాల్గొన్న ఆర్చరీలు

వర్సిటీలో ముగిసిన ఆర్చరీ ఛాంపియన్‌షిప్ పోటీలు



ప్రజాశక్తి - ఎఎన్‌యు

గత 4 రోజులుగా 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ క్రీడా మైదానంలో జరిగిన చెరుకూరి లెనిన్ ఓల్గా మెమోరియల్ అండర్-13, అండర్-10 నేషనల్ ఆర్చరీ చాంపియన్‌షిప్ పోటీలు ఘనంగా ముగిశాయి. అండర్-10 ఆర్చరీ ఛాంపియన్‌షిప్ మెడల్స్ సాధించిన రికర్వ్, కాంపౌండ్, ఇండియన్ రౌండ్ విభాగాలలో ఆర్చర్లకు అర్జున ద్రోణాచార్య అవార్డ్ గ్రహీత సంజీవసింగ్, కాంపిటేషన్ డైరెక్టర్ బ్రిజేష్ కుమార్, డైరక్టర్ ఆఫ్ షూటింగ్ యల్.మూర్తి, చీఫ్ జడ్జి అరుందతి సిల్ విజేతలకు మెడల్స్, మెమోంటోలు అందజేశారు. ఈ కార్యక్రమాన్నికి ఎ.పి.ఎ.ఎ. ప్రధాన కార్యదర్శి చెరుకూరి సత్యనారాయణ, బి.వి.రమణ, జి.ప్రేమ్‌కుమార్, బి.శ్రావణ్‌కుమార్ విజేతలకు అభినందలు తెలిపారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, నాగార్జున యూనివర్సిటీ విసి కె గంగాధర్, ఒక్టార్, కె.రత్న షీలామణి, రిజిస్ట్రార్, జి. సింహాచలం తదితరులు పోటీలు జయప్రదం నిర్వహించడానికి తగిన ప్రోత్సాహం ఇచ్చినందుకు నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న యూనియన్ రాష్ట్ర నేత కె సుబ్బరావమ్మ, వేదికపై దండా లక్ష్మీనారాయణ తదితరులు

అంగన్వాడీల వేతనాలు పెంచాలి

యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ

అంగన్వాడీ గుంటూరు జిల్లా గౌరవాధ్యక్షులుగా వై.రమణ




వై . రమణ

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అంగన్వాడీల వేతనాలు పెంచాలని అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎవిఎన్ కుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సుబ్బరావమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా ఇంతవరకు వేతనాలు పెంచకుండా అంగన్వాడీలకు ద్రోహం చేసిందని అన్నారు. అంగన్వాడీలకు వేతనాలు పెంచకపోగా ఉద్యోగుల పేరుతో కరెంట్ బిల్లులు పెంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు గ్రాట్యుటి ఇస్తామని మోసం చేశారని అన్నారు. అంగన్వాడి ఓట్లతో గెలిచిన రాష్ట్ర ప్రభుత్వం గెలిచిన తర్వాత తీవ్ర అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కె.వై.సి ప్రాబ్లం వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులుగా వై.రమణ ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దీప్తి, ఉపాధ్యక్షులు సుకన్య, నాయకులు ధనలక్ష్మి, హేమలత, రాజకుమారి, శివ పార్వతి పాల్గొన్నారు.

ఆర్‌విఆర్ అండ్ జెసి విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-గుంటూరు



వివిధ కంపెనీల ప్రాంగణ నియామకాల్లో తమ కళాశాల విద్యార్థులు ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఇప్పటి వరకు 753 మంది ఉద్యోగాలు సాధించటం గర్వకారణం అని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీ మోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల బెంగుళూరుకు చెందిన ఇన్గటి సాఫ్ట్ వేర్ కంపెనీ, చెన్నైకి చెందిన జి.జి.ఎస్ ఇంజనీరింగ్ సర్వీసెస్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ, తెలంగాణలోని ఉసై ఫోర్జ్ నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో 8 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని తెలిపారు. సిఎస్‌ఈ విద్యార్థి రవి శంకర్, మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు బి.లక్ష్మి చైత్ర, బి.రమణ, ఎమ్.వి.సాయి కిరణ్, వై.హేమంత్ కుమార్, జి.రాకేష్, ఎమ్.నరేంద్ర రెడ్డి, ఆర్.పవన్ ఉద్యోగాలు పొందారన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయా విద్యార్థులకు కళాశాల సెక్రటరీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

గుంటూరు స్పందనలో 231 అర్జీలు స్వీకరణ

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన ప్రతి పిటీషన్ క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులకు సూచించారు. సోమవారం కలక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్‌తేజ, డిప్యూటీ కలెక్టర్ గంగరాజు , డిఆర్‌ఓ షేక్.ఖాజావలి, ఆర్డిఓ శ్రీనివాసరావు ప్రజల నుండి 231 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కార వేదికలో అందిన పిటీషన్లను గడువులోపు నాణ్యతగా పరిష్కరించాలన్నారు. శాఖల వారీగా పెండింగ్ దరఖాస్తులపై జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్‌తేజ సమీక్షించి సూచనలు చేశారు.ఫిర్యాదుల పరిష్కారాన్ని నిర్ణీత గడువులోపు ఎట్టి పరిస్తితుల్లోనూ పరిష్కరించాల్సి వుందన్నారు. కోర్టు కేసులకు సంబంధించి సమీక్షిస్తూ గౌరవ కోర్టులకు ఎప్పటికప్పుడు కౌంటర్లు దాఖలు



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్

పరచాలన్నారు. ఎలాంటి పరిస్థితుల్లో కూడా కేసు కంటెమ్ట్ వరకు వెళ్ళకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ సిఇఓ జ్యోతిబసు, డిఆర్‌డిఎ, డ్వామా, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్లు విజయలక్ష్మి, శంకర్, ప్రసాద్, డిపిఓ బి.వి.నాగ సాయి కుమార్, ఎస్.ఈ పంచాయతీ రాజ్ బ్రహ్మయ్య వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పసుపు బస్తాకు 75కేజీల చొప్పున పరిహారం లెక్కించాలి..

దుగ్గిరాలలోని శుభమ్ మహేశ్వరి కోల్డ్ స్టోరేజి అగ్ని ప్రమాదంలో నష్టపోయిన పసుపు రైతులకు బస్తాకు 76 కెజిల చొప్పున లెక్కించి, క్వింటాల్‌కు రూ.7వేలు ఒకే విడతలో పరిహారం ఇప్పించాలని రైతు సంఘం నాయకులు గ్రీవెన్స్‌లో కలెక్టర్‌ను కోరారు. ఈమేరకు బాపట్ల జిల్లా ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వి.వెంకట్రామయ్య మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో సుమారు లక్ష బస్తాలు నష్టపోయామని, మేము నిల్వపెట్టినప్పుడు ప్రతి బస్తా 75 కెజిల చొప్పున లెక్కించి ఖచ్చితమైె బరువుతో దాచుకున్నామని, అందుకు సంబంధించిన బిల్లులు కూడా ఉన్నాయన్నారు. కానీ నేటి వరకూ రైతుల సరుకు ఎంత అనేది నిర్ధారించలేదన్నారు. కేవలం బస్తాల లెక్క మాత్రమే ప్రకటిస్తున్నారన్నారు. అగ్నిప్రమాదం జరిగిన సమయంలో 2024 జులై 10 నాడు క్వింటాల్ రూ.14వేలు ధర ఉందని, అయితే క్వింటాల్‌కు రూ.7వేలకు మంత్రి అచ్చన్నాయుడు సమక్షంలో ఒప్పందం జరిగిందన్నారు. త్వరలో సమస్య పరిష్కారం అవుతుందని, రేటు తగ్గినా రైతులు ఒప్పుకున్నారని, కానీ



ఇంతవరకూ పరిష్కారం కాలేదన్నారు. అంతేకాకుండా బస్తాకు 75 కెజిల చొప్పున లెక్కించి ఇవ్వకపోతే మరింత నష్టపోతామన్నారు. కావున మా సమస్య పరిష్కరించాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో జి.వి.సుబ్బారావు, ఎల్.భాస్కర్‌రెడ్డి, ఎం.శివసాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిఎంసి గ్రీవెన్స్‌కు 61 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం నగరపాలక సంస్థలో చేపట్టే డయల్ యువర్ కమిషనర్, గ్రీవెన్స్‌లో ప్రజలు ఇస్తున్న ఆర్జీలలో మౌలిక వసతులకు సంబందించిన అర్జీలను శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. సోమవారం నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్‌లో డయల్ యువర్ కమిషనర్, గ్రీవెన్స్ నిర్వహించారు. తొలుత డయల్ యువర్ కమిషనర్ ద్వారా 18 ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం గ్రీవెన్స్‌లో ప్రజల నుండి నేరుగా 43 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అర్జీలలో తక్షణమే పరిష్కారం చేయగలిగే వాటిని జాబితా తయారు చేసి, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా



అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్

ఓబులేసు, డిప్యూటీ కమిషనర్ డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, ఎస్.ఈ.నాగమల్లేశ్వరరావు, సిపి రాంబాబు, మేనేజర్ బాలాజీబాష తదితరులు పాల్గొన్నారు.



21 మందికి కారుణ్య నియామక ఉత్తర్వులు

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లా రోడ్డురవాణా సంస్థలో విధులు నిర్వహిస్తూ మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు 13 మందికి గ్రామ / వార్డు సచివాలయాల్లో, జైళ్ల శాఖలో, 9 మందికి జిల్లా పంచాయితీ శాఖలో కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు కల్పించారు. సోమవారం నియామక ఉత్తర్వులను కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి సంయుక్త కలెక్టర్ ఎ.భార్గవ్‌తేజతో కలిసి అందచేశారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ ఖాజావలి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, జెడ్పి సిఇఓ జ్యోతిబసు, డిపిఒ నాగసాయికుమార్ పాల్గొన్నారు.

సైనికుల సంక్షేమ నిధికి మెప్మా రూ.2.05 లక్షల విరాళం

గుంటూరు జిల్లా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ స్వయం సహాయక బృందాల నుండి సాయుధ దళాల పతాక దినోత్సవం 2024 నిధికి విరాళాల నిమిత్తం సేకరించిన మొత్తం రూ. 2,05,197ల చెక్కును పీడీ మెప్మా వి.విజయలక్ష్మి సోమవారం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి చేతులమీదుగా జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఆర్.గుణషీలాకు అందజేశారు. కార్యక్రమంలో జేసీ ఎ.భార్గవ్‌తేజ, డిఆర్‌ఓ షేక్. ఖాజావలి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గంగరాజు , జెడ్పి సిఇఓ జ్యోతిబసు పాల్గొన్నారు

హౌస్‌హోల్డ్ సర్వేలో నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వం నుండి పౌరసేవలతో పాటు, సంక్షేమ పథకాలు, ఇతర ప్రయోజనాలు పొందాలంటే వార్డు సచివాలయాల కుటుంబాల (హౌస్ హోల్డ్) జాబితా గానీ, ఆర్టీజీఎస్ డేటా బేస్‌లో తమ వివరాలు తప్పనిసరిగా నమోదు చేసుకొని ఉండాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆయా పథకాల అమలు, వినతుల పరిష్కార సమయంలో కుటుంబ జాబితాలోని వివరాలు సరి పోల్చుకొన్న తర్వాతే తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సదరు మ్యాపింగ్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందే వారే కాకుండా ఉద్యోగులు, ఇతర వర్గాల ప్రజలకూ తప్పనిసరి అని, రానున్న కాలంలో రిజిస్ట్రేషన్లు, దస్తావేజులలో ఇంటి పన్ను మార్పులకు, జనన, మరణ ధ్రువపత్రాల జారీకి, పట్టాదారు పాసు పుస్తకాల వంటి వాటికి కూడా వివరాలు నమోదు అయి ఉండాలన్నారు. వార్డు సచివాలయ కార్యదర్శులు హౌస్ ల్డ్ సర్వే చేశారని, ఇంకా ఎవరైనా సర్వేలో కవర్ కాకుంటే అందుబాటులోని సచివాలయంలో సంప్రదించి వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు.

ముస్లిములకు డేగల ప్రభాకర్ ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సానిక సుద్దపల్లి డొంకలో సోమవారం సాయంత్రం ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డేగల ప్రభాకర్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఎంతో భక్తి శ్రద్ధలతో పాటిస్తారని చిన్నపిల్లల నుంచి మొదలుకొని వద్దుల వరకు కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయం అన్నారు. రంజాన్ మాసం మత సామారస్యానికి ప్రతికగా నిలుస్తుందన్నారు. ఇఫ్తార్ విందులతో సోదర భావం పెంపొంది, ప్రజల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు.

